వీలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వెలుబడుతున్న
ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA
రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక
తెలుగు మాసపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన ప్రతి మండలం నుండి విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
+91 9381910611 , 7989289492

www.prajaswecha.com

# ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA

రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక




| హైదరాబాద్ | సంచిక : 1 | సంపుటి : 134 | ఎడిటర్ : తరిగొప్పుల లక్ష్మి మహేందర్ ప్రజాపతి | అక్టోబర్ 2024 | వెల : రూ 10/- |
|---|---|---|---|---|---|




6

## 6 నుంచి సామాజిక, ఆర్థిక, కుల గణన సర్వే

- జిల్లా కలెక్టర్లకు ప్రభుత్వం దిశానిర్దేశం
- ఉప ముఖ్యమంత్రి భట్టి సమీక్ష

హైదరాబాద్,
భారత రాజ్యాంగం మన సమాజంలో సమానత్వాన్ని సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నది. ఇందుకు అనుగుణంగా రాష్ట్రంలో నవంబర్ 6 వ తేదీ నుండి సామాజిక, ఆర్థిక, కుల గణన సర్వే చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వెల్లడించారు. సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వేలో అన్నింటినీ చేర్చాలని

-మిగతా 3లో





## మద్యంతో కేటీఆర్
# దీపావళి వేడుకలు

- దావత్ అయితే క్యాసినో కాయిన్స్ ఎలా వచ్చాయి
- తప్పు చేయకుంటే రాజ్ పాకాల ఎందుకు తప్పించుకున్నారు
- మూసీ సునరుజ్జీవ ప్రాజెక్ట్ కోసం వెనకడుగు వేసే ప్రసక్తి లేదు
- సమయం వచ్చినప్పుడు మూసీ ప్రాంతంలో పాదయాత్రచేస్తా
- నవంబర్ 1న మూసీ ప్రాజెక్ట్‌కు శంకుస్థాపన చేస్తాం
- మల్లన్న సాగర్ నుంచి హిమాయత్ సాగర్‌కు నీటి తరలింపు
- హైడ్రావల్ల రియల్ఎస్టేట్ పడిపోయిందన్న వాదన తప్ప
- 10 నెలల్లో 50వేల ఉద్యోగాలు ఇచ్చిన ఘనత మాది
- అణచివేతతో ప్రజాగ్రహాన్ని మూటగట్టుకోలేను
- ప్రజాస్వామ్యబద్ధంగానే వ్యవహరిస్తాం
- ఫోన్ ట్యాపింగ్, కాళేశ్వరం, విద్యుత్ కొనుగోళ్లపై విచారణ
- విచారణ విషయంలో కక్షసాధింపు ఉండదు
- మీడియాతో చిట్‌చాట్‌లో సీఎం రేవంత్ రెడ్డి స్పష్టీకరణ

దీపావళి ముందు జన్వాడలో సారాబుడ్లు

హైదరాబాద్,
దీపావళి అంటే ఎవరైనా చిచ్చుబుడ్లు కాలుస్తారు. కానీ, జన్వాడ ఫామ్‌హౌస్‌లో మాత్రం సారాబుడ్లు బయటికొచ్చాయి. అనధికార విదేశీ మద్యంతో కేటీఆర్ దీపావళి జరుపుకొంటున్నారా? జన్వాడ ఫామ్‌హౌస్‌పై భారాస కట్టుకథలు హాస్యాస్పదం. ప్రభుత్వం చేసే మంచి పనులకు మీడియా సహకరించాలి..అని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. మాజీ మంత్రి కేటీఆర్ బావమరిది రాజ్ పాకాల విందుపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

-మిగతా 3 లో



## 70 ఏళ్లు పైబడ్డ వారికి ఆయుష్మాన్ భారత్

- పథాకాన్ని ప్రారంభించిన ప్రధాని మోడీ
- ఢిల్లీ, బెంగాల్లో అమలు చేయకపోవడంపై విచారం

న్యూఢిల్లీ,
దేశవ్యాప్తంగా 70 ఏళ్లు పైబడిన వారందరికీ రూ.5 లక్షల ఉచిత ఆరోగ్య బీమా సదుపాయం అందుబాటులోకి వచ్చింది. 'ఆయుష్మాన్ భారత్ ప్రధానమంత్రి జన్ ఆరోగ్య యోజన' కింద తీసుకొచ్చిన ఈ సదుపాయాన్ని ప్రధాని నరేంద్రమోదీ మంగళవారం ప్రారంభించారు. ధన్వంతరి జయంతి, తొమ్మిదో ఆయుర్వేద డే సందర్భంగా ఈ

-మిగతా 3లో



## ఎనుముల కాదు.. ఎగవేతల రేవంత్ రెడ్డి

- ఇచ్చిన హామీలు అమలు చేయడంలో విఫలం
- దేవుళ్లపై ఒట్టేసి..మాట తప్పితే రాష్ట్రానికి అరిష్టం
- అన్ని వర్గాలను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం
- వనపర్తి సభలో మాజీమంత్రి హరీష్ రావు విమర్శలు

వనపర్తి,
నాపై ఎన్ని కేసులు పెట్టినా.. ఇచ్చిన హామీలను అమలు చేసేదాకా ముఖ్యమంత్రిని ఎగవేతల రేవంత్‌రెడ్డి అని పిలుస్తానని మాజీ మంత్రి, బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు స్పష్టం చేశారు. కొత్త పథకాలు రాలేదని.. పథకాలు బంద్ పెడుతున్నడని విమర్శించారు. బతుకమ్మ చీరెలు లేవు.. కేసీఆర్ కిట్లు లేవు.. చెరువుల్లో చేప పిల్లలు లేవు.. బీఆర్ఎస్ ప్రశ్నిస్తుంది కనుక ఆ మాత్రం అయినా చేస్తున్నారన్నారు. వరంగల్ డిక్లరేషన్‌లో అనేక హామీలు ఇచ్చారని.. ఒక్కటైనా అమలు అవుతుందా? అని ప్రశ్నించారు. అయితే, దేవుడి మీద ఒట్లు అడిగితే తిట్లు అంటూ విమర్శలు గుప్పించారు. తిట్లతో పాటు కేసులు కూడా పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

-మిగతా 3లో



## దీపావళి కానుకగా ఇందిరమ్మ ఇళ్లు

- డిసెంబర్‌లో మిగిలిన వారికీ రుణమాఫీ
- పత్తి తూకంలో మోసం చేస్తే తోక కట్ చేస్తాం
- మంత్రిపొంగులేటి, సుధాకర్ రెడ్డి వెల్లడి

ఖమ్మం,
అర్హులైన రైతులందరికీ రుణమాఫీ చేస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మరోమారు స్పష్టం చేశారు. మిగిలిన రైతులకు కూడా ఇది వర్తిస్తుందని అన్నారు. ఎవరైనా తమకు రుణమాఫీ జరగకుంటే అధికారులతో సంప్రదించాలని అన్నారు. ఖమ్మం

-మిగతా 3లో

## బూతుపురాణంలో
# కేసీఆర్ కుటుంబ దిట్ట




- తండ్రి బాటలోనే నడుస్తున్న కేటీఆర్
- దీపావళికి పూజలు చేయాలి...దావత్‌లు చేస్తారా
- మూసీ పునరుద్ధరణకు వ్యతిరేకం కాదు
- మీడియాతో కేంద్రమంత్రి బండి సంజయ్

విశాఖపట్నం,
కేసీఆర్ కుటుంబంలో అంతా బూతులే మాట్లాడుతారని, కెసిఆర్ బాటలో ఇప్పుడు కెటిఆర్ నడుస్తున్నాడని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. వారిది బూతుపురాణం కుటుంబమని.. ఉదయం లేస్తే చాలు ఆ పార్టీ నేతలు అందరూ బూతులే మాట్లాడుతారని బండి సంజయ్ అన్నారు. వాళ్లు చేస్తే సంసారం మిగిలిన వాళ్ళు చేస్తే వ్యభిచారం అన్నట్టు మాట్లాడతారని మండిపడ్డారు. కేసీఆర్ తిట్టినట్లు బూతులు ఎవరు తిట్టలేదని.. తండ్రి లాగే కొడుకు కేటీఆర్ ప్రవర్తిస్తున్నారని అన్నారు.

-మిగతా 3లో

## దీపావళి వేడుకలు అయోధ్య సిద్ధం



- సరయూ నదీ తీరంలో 'దీపోత్సవ్'
- లక్షలాది దీపాలు వెలిగించాలని నిర్ణయం

అయోధ్య,
దీపావళి వేడుకలకు పవిత్ర పుణ్యక్షేత్రం అయోధ్య నగరం ముస్తాబవుతోంది. ఒకేసారి లక్షలాది దీపాలు వెలిగించి ప్రపంచ రికార్డు సృష్టించేందుకు సిద్ధమైంది. ఏటా దీపావళి పర్వదినానికి ముందు రోజు అయోధ్యలోని సరయూ నదీ తీరంలో 'దీపోత్సవ్' కార్యక్రమాన్ని నిర్వహిస్తుంటారు. ఇందులో భాగంగానే గతేడాది

-మిగతా 3లో

## యువత తలచుకుంటే అద్భుతాలే

- రోజ్‌గార్ మేళా కార్యక్రమంలో కిషన్ రెడ్డి

హైదరాబాద్,
యువతతో ఎన్నో అద్భుతాలు చేయవచ్చని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పేర్కొన్నారు. వికసిత్ భారత్ దిశగా ముందుకెళ్తున్నామని, మరో 25 ఏళ్ల పాటు మనకు అమృత కాలమని తెలియజేశారు. వివిధ దేశాలలో యువత జనాభా తగ్గుతోందని, మన వద్ద పుష్కలంగా ఉన్నారని కేంద్ర మంత్రి తెలిపారు. హైదరాబాద్ నగరంలోని భారతీయ విద్యాభవన్ పాఠశాలలో రోజ్‌గార్ మేళా కార్యక్రమంలో కిషన్ రెడ్డి పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వ విభాగాల్లో ఎంపికైన 155 మందికి నియామక పత్రాలు అందించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు.



-మిగతా 3లో

# రాజస్థాన్‌లో ఘోర బస్సు ప్రమాదం

12మంది మృతి...40మందికి పైగా క్షతగాత్రులు



జయపుర,

రాజస్థాన్ లోని సీకర్ జిల్లాలో మంగళవారం జరిగిన ఘోర బస్సు ప్రమాదంలో 12 మంది మృతి చెందగా, 40 మందికి పైగా గాయపడ్డారు. సాలాసర్ నుంచి వస్తున్న ప్రైవేటు బస్సు లక్షణ్‌గఢ్‌కు దాటిన తర్వాత ఒక కల్వర్ట్‌ను ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. క్షతగ్రాతులను లక్ష్మణ్ గఢ్‌లోని ఆసుపత్రిలో చేర్చగా పలువురి పరిస్థితి ప్రమాదకరంగా ఉంది. సాలాసర్ నుంచి వస్తున్న బస్సు మధ్యాహ్న లక్ష్మణ్‌గఢ్ వద్ద అదుపుతప్పి ఒక కల్వర్ట్‌ను ఢీకొన్నట్టు జిల్లా ఎస్పీ భువన్ భూషణ్ తెలిపారు. 12 మంది ప్రాణాలు కోల్పోగా పెద్ద సంఖ్యలో గాయపడ్డారని, వారిని లక్ష్మణ్‌గఢ్, సీకర్ ఆసుపత్రుల్లో చేర్చామని చెప్పారు. కాగా, ఏడుగురు ప్రయాణికులు లక్ష్మణ్‌గఢ్‌లో మృతిచెందినట్టు ఎస్‌కే ఆసుపత్రి వైద్యులు తెలిపారు. మొత్తం 27 మంది పేషెంట్లు తమ ఆసుపత్రికి వచ్చారని, ఇద్దరు మార్గమధ్యంలోనే మృతిచెందగా, చికిత్స అందిస్తుండగా మరో ముగ్గురు ప్రాణాలు కోల్పాయారని తెలిపారు. ఏడుగురు పేషెంట్లను తదుపరి చికిత్స కోసం జైపూర్‌కు పంపుతున్నామని, ప్రస్తుతం 22 నుంచి 23 మంది తమ ఆసుపత్రిలో చికిత్స తీసుకుంటున్నారని వివరించారు. సీకర్ జిల్లాలో బస్సు ప్రమాద ఘటనలో పలువురు ప్రాణాలు కోల్పోవడంపై ముఖ్యమంత్రి భజన్‌లాల్ శర్మ విచారం వ్యక్తం చేశారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. క్షతగాత్రులకు తక్షణ సాయం అందించాల్సిందిగా అధికారులను ఆదేశించారు.

# పివి సింధుకు కేటాయించిన స్థలంపై వివాదం

-దానిని కాలేజీకే ఇవ్వాలని స్థానికుల పట్టు



విశాఖపట్నం

విశాఖ నగరంలో బ్యాడ్మింటన్ క్రీడాకారిణి పీవీ సింధుకు కేటాయించిన స్థలం వ్యవహారంలో వివాదం చోటు చేసుకుంది. బ్యాడ్మింటన్ స్టార్ పీవీ సింధు అకాడమీ, స్పోర్ట్స్ స్కూల్‌కు గత ప్రభుత్వం తోటగురువులో స్థలాన్ని కేటాయించింది. అయితే ఆ స్థలంపై ప్రస్తుతం స్థానికులు ఆందోళనకు దిగారు. ఆ స్థలంలో జూనియర్ కాలేజ్ నిర్మించాలంటూ వారు నిరసనకు దిగారు. జూనియర్ కాలేజ్ కేటాయించాలంటూ ప్రభుత్వాన్ని ఇప్పటికే పలుమార్లు స్థానికులు కోరారు. ఈ వ్యవహారంపై ప్రస్తుతం అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం, ఇటు బ్మాడ్మింటన్ క్రీడాకారిణి పీవీ సింధు ఎలా స్పందిస్తారో చూడాలి. 2021, జూన్‌లో అప్పటి జగన్ ప్రభుత్వం పీవీ సింధుకు విశాఖలో రెండు ఎకరాలు కేటాయిస్తూ నిర్ణయం తీసుకుంది. విశాఖలో బ్యాడ్మింటన్ అకాడమీ, స్పోట్స్ర్ స్కూల్ ఏర్పాటు చేసేందుకు గాను పీవీ సింధుకు ప్రభుత్వం భూమిని కేటాయించింది.

# విల్లా కోంటే రూ.4 కోట్ల కారు ఫ్రీ



న్యూఢిల్లీ,

నోయిడాకు చెందిన ఓ ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థ బంపర్ ఆఫర్ ప్రకటించింది. తమ లగ్జరీ విల్లాలను కొనుగోలు చేసిన వారికి ఇటలీకి చెందిన సూపర్ లగ్జరీ కార్ల తయారీ సంస్థ ఆటోమోబిలి లాంబోర్గిని కారును కాంప్లిమెంటరీ కింద అందజేయనున్నట్లు తెలిపింది. నోయిడాలోని ప్రముఖ రియల్ ఎస్టేట్ డెవలపర్ అయిన జేపీ గ్రీన్స్.. గ్రేటర్ నోయిడాలో 3 బిహెచ్, 4 బిహెచ్, 5 బిహెచ్, 6 బిహెచ్ సహా పలు విల్లాలను నిర్మించింది. వీటి ధరలు రూ.51 లక్షల నుంచి రూ.30 కోట్ల వరకూ నిర్ణయించింది. కొనుగోలు దారులను ఆకర్షించేందుకు ఆఫర్‌ను కూడా ప్రకటించారు. ఈ మేరకు రియల్టర్ గౌరవ్ గుప్తా తమ సంస్థ నిర్మించిన అల్ట్రా ప్రీమియం విల్లాలను కొనుగోలు చేసే వారికి సోషల్ మీడియా వేదికగా బంపర్ ఆఫర్‌ను ప్రకటించారు. రూ.26 కోట్ల కంటే ఎక్కువ ధర కలిగిన విల్లాను కొంటే రూ.4 కోట్ల కంటే ఎక్కువ విలువైన కాంప్లిమెంటరీ లాంబోర్గినీ ఉరస్ ఇవ్వనున్నట్లు తెలిపారు.

# ఫ్యూచర్ సిటీకి వేగంగా కసరత్తు

-పలు రకాలుగా యంగ్ ఇండియా నమూనాలు

-సిఎం రేవంత్ రెడ్డి కసరత్తు



హైదరాబాద్,

ఫ్యూటర్ సిటీ పనులకు వేగంగా అడుగులు పడుతున్నాయి. భూసేకరణ,రహదారుల నిర్మణానికి సంబంధించి ప్రణాళికలు సిద్ధం అవుతున్నాయి. అలాగే అంతర్జాతీయ ప్రమాణాలతో అధునాతన హంగులతో 'యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ'ని నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీని నిర్మాణానికి మెగా సంస్థ ముందుకు వచ్చింది. ఈ క్రమంలో సిఎం రేవంత్ సమక్షంలో ఒప్పందం కూడా జరిగింది. ఈ క్రమంలో ఇక పనులు కూడా వేగం పుంజుకోనున్నాయి. సిఎం రేవంత్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా దీనిని రూపొందించారు. అందుకు తగ్గట్లుగా ఏర్పాట్లు చేస్తున్నారు. ఫ్యూచర్ సిటీ నిర్మాణం లక్ష్యంగా ముందుకు సాగుతున్నారు. మెగా కంపెనీ రావడంతో నిర్మాణాలకు సంబంధించి పలు నమూనాలను సర్కారు తయారు చేయించింది. ప్రపంచస్థాయి మౌలిక సదుపాయాలతో యూనివర్సిటీ క్యాంపస్‌ను దేశంలో అందరి దృష్టిని ఆకర్షించేలా నిర్మించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తాజాగా ఆర్కిటెక్ట్ ఇంజినీర్లకు, నిర్మాణ బాధ్యతలు చేపట్టిన మేఘా కంపెనీ ప్రతినిధులకు సూచించారు. నవంబరు 6వ తేదీన పనులు ప్రారంభించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది. ఎనిమిది నుంచి పది నెలల్లోగా ఈ భవనాల నిర్మాణం పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. స్కిల్స్ యూనివర్సిటీ నిర్మాణానికి మేఘా కంపెనీ ఇటీవలే రూ.200 కోట్ల విరాళం అందించింది. అదానీ కంపెనీ సైతం రూ.100 కోట్ల విరాళం అందజేసింది. వీటితోపాటు వివిధ కార్పొరేట్ కంపెనీల భాగస్వామ్యం, విరాళాల ద్వారా సమీకరించిన నిధులతో కార్పస్ ఫండ్‌ను ప్రభుత్వం జమ చేస్తోంది. వీటితో యూనివర్సిటీ నిర్వహణకు భవిష్యత్తులో ఆర్థికపరమైన ఇబ్బంది తలెత్తకుండా చూడాలని ప్రభుత్వం భావిస్తోంది. రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలంలోని మీర్‌ఖాన్‌పేట సమీపంలో దాదాపు 57 ఎకరాల విస్తీర్ణంలోని యూనివర్సిటీ స్థలంలో అడ్మినిస్ట్రేషన్ బిల్డింగ్‌తోపాటు.. అకడమిక్ బ్లాక్, వర్క్ షాప్‌లు, బాలికలు, బాలురకు వేర్వేరుగా వసతి గృహాలు, డైనింగ్ హాల్, స్టాఫ్ క్వార్టర్ల నిర్మాణం చేపట్టాలని నిర్ణయించింది. వీటితోపాటు ఆడిటోరియం, లైబ్రరీ, సువిశాల మైదానం, పార్కింగ్ ఏరియా ఉండేలా ఈ డిజైన్లు రూపొందించారు. సువిశాల ప్రాంగణంలో ఎక్కువ ఖాళీ స్థలం, పచ్చదనం ఉండేలా నమూనాలు తయారు చేయించారు. ఆరు వేల మంది విద్యార్థులకు నైపుణ్య శిక్షణ, వసతి సదుపాయాలు ఉండేలా క్యాంపస్‌లో నిర్మాణాలను చేపట్టనుంది. అన్ని భవనాలపై సోలార్ పవర్ ప్లాంట్లను అమర్చనున్నారు. వీటితోపాటు విద్యుత్తు వినియోగం తగ్గించేలా.. ఏసీల వాడకం లేకుండా కొన్ని భవనాల్లో గాలి, వెలుతురు ఉండేలా అధునాతన డిజైన్లు రూపొందించారు. స్కిల్స్ యూనివర్సిటీకి శంషాబాద్ విమానాశ్రయంతోపాటు ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా నుంచి సులభంగా చేరుకునేందుకు వీలుగా కొత్త రహదారి నిర్మించాలని టీజీఐఐసీ, హెచ్‌ఎండీఏ, రహదారులు భవనాల శాఖల అధికారులు ప్రణాళిక సిద్ధం చేశారు. ఔటర్ రింగ్ రోడ్డు(ఓఆర్ఆర్) ఎగ్జిట్ 13 రావిర్యాల నుంచి కొంగరకలాన్ మీదుగా మీర్‌ఖాన్‌పేట్.. అక్కడి నుంచి ఆమనగల్లు మండలం ఆకుతోటపల్లి వద్ద రీజనల్ రింగ్‌రోడ్‌ని అనుసంధానం చేస్తూ 40 కిలోమీటర్ల రహదారిని అందుబాటులోకి తీసుకుని రానున్నారు. ఈ రహదారిని ఓఆర్ఆర్‌లా 200 అడుగుల వెడల్పుతో నిర్మించనున్నారు. రావిర్యాల నుంచి ఆకుతోటపల్లి వరకూ ఉన్న మార్గంలో కొన్ని గ్రామాల నుంచి ఈ రహదారి వెళ్లనుండగా.. భూసేకరణపై రెవెన్యూ అధికారులు ప్రణాళికలు రూపొందిస్తున్నారు. మొత్తంగా ఫ్యూటచర్ సిటీలో ఈ వర్సిటీ కీలకం కానుంది.

# తెలంగాణ పోలీసులకు దీపావళి శుభవార్త


-సరెండర్ లీవ్‌ల బడ్జెట్ రూ.182.48 కోట్లు విడుదల




హైదరాబాద్,

తెలంగాణ పోలీసులకు రాష్ట్ర ప్రభుత్వం దీపావళి శుభవార్త తెలిపింది. పోలీస్ సిబ్బందికి పెండింగ్‌లో ఉన్న సరెండర్ లీవ్‌ల బడ్జెట్ రూ.182.48 కోట్లను మంజూరు చేసింది. సిఎం రేవంత్ రెడ్డి, డిప్యూటి సిఎం భట్టిల ఆదేశాల మేరకు ఆర్థికశాఖ ఉత్తర్వులను జారీ చేసింది. ఎంతోకాలంగా పోలీస్ సిబ్బంది ఎదురుచూస్తున్న సరెండర్ లీవ్‌లకు సంబంధించిన బడ్జెట్‌ను విడుదల చేయడంపై పోలీస్ అధికారుల సంఘాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి. మిగిలిన బకాయిలను దశలవారీగా త్వరితగతిన మంజూరు చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తుంది. ఇంతకాలం పోలీసు సిబ్బందికి సరెండర్ డబ్బులు సకాలంలో అందకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. ఆదివారాలు, సెలవులు, పండగలు... ఇతర ముఖ్యదినాల్లో సైతం పోలీసులు విధులు నిర్వహించాల్సి ఉంటుంది. గతేడాది జూలై, నవంబర్, ఈ ఏడాది జనవరికి సంబంధించిన డబ్బులు చాలా మంది పోలీసు సిబ్బందికి అందలేదు. నెలలో 30 రోజులూ డ్యూటీలో ఉండాల్సిందే. అందుకే వీరికి ప్రభుత్వం ప్రోత్సాహకంగా సరెండర్ లీవ్స్ పేరుతో ప్రోత్సాహకం అందిస్తోంది. దీనికి తోడు ఆరు నెలలుగా టీఏ, నాలుగేళ్లుగా డీఏలు చెల్లించకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో సరెండర్స్‌పై ఆశలు చిగురిస్తున్నాయి. తాజాగా ప్రభుత్వం నిధులు విడుదల చేయడంతో పోలీసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# జియో నుంచి మొబైల్ పేమెంట్ క్షణాల్లో.. ఎలాగంటే..?!




న్యూఢిల్లీ,

లయన్స్ అనుబంధ జియో ఫైనాన్సియల్స్ సంస్థ కూడా ఫిన్ టెక్ లావాదేవీల్లో భాగమైంది. జియో ఫైనాన్సియల్ సర్వీసెస్ అనుబంధ జియో పేమెంట్ సొల్యూషన్స్‌కు ఆన్ లైన్ పేమెంట్ లావాదేవీలు జరిపేందుకు ఆర్బీఐ అనుమతి ఇచ్చింది. తమ సంస్థ ఆన్ లైన్ లావాదేవీలు జరిపేందుకు ఆర్బీఐ అనుమతించడంతో భారత్ డిజిటల్ పేమెంట్ సర్వీసుల దిశగా ఒక కీలక అడుగు ముందుకు పడిందని జియో ఫైనాన్సియల్ సర్వీసెస్ మంగళవారం స్టాక్ ఎక్స్ఛేంజీల ఫైలింగ్‌లో తెలిపింది. ఆర్బీఐ అనుమతులకు అనుగుణంగా పేమెంట్ అండ్ సెటిల్‌మెంట్ సిస్టమ్స్ యాక్ట్ -2007లోని సెక్షన్ -7కు లోబడి డిజిటల్ లావాదేవీలు జరిపేందుకు జియో పేమెంట్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ అలియాస్ జియో పేమెంట్ సొల్యూషన్స్ (జేఎస్‌పీఎల్) కు అనుమతి ఇస్తున్నట్లు జేఎస్‌పీఎల్‌కు ఆర్బీఐ సోమవారం సర్టిఫికెట్ ఆఫ్ ఆథరైజేషన్ అందజేసింది. ఈ వార్త వెలుగు చూడటంతో మంగళవారం జియో ఫైనాన్సియల్ షేర్లు వృద్ధి చెందాయి. 1.45 శాతం లాభంతో రూ.321.45 వద్ద ట్రేడ్ అయ్యాయి. జియో ఫైనాన్సియల్ సర్వీసెస్ (జేఎఫ్ఎస్) అనుబంధ జియో పేమెంట్స్ బ్యాంకు ప్రస్తుతం డిజిటల్ సేవింగ్స్ అక్కౌంట్స్ విత్ బయో మెట్రిక్ అథంటికేషన్, ఫిజికల్ డెబిట్ కార్డు జారీ చేస్తోంది. 15 లక్షల మంది ప్రస్తుతం సేవలు అందుకుంటున్నారు. ఇటీవల కొత్త ఖాతాదారులను చేర్చుకోరాదంటూ పేటీఎం పేమెంట్స్ బ్యాంకుకు ఆర్బీఐ ఆంక్షలు విధించిన నేపథ్యంలో జియో పేమెంట్ బ్యాంకుకు అడ్వాంటేజీ కానున్నదని భావిస్తున్నారు.

# పోలీసులకు ఆ హక్కు లేదు

- స్థిరాస్తుల స్వాధీనంపై సుప్రీంకోర్టు కీలక తీర్పు



న్యూఢిల్లీ

పౌరులకు చెందిన స్థిరాస్తులను ఎట్టి పరిస్థితులలోనూ పోలీసులు స్వాధీనం చేసుకోరాదని, వారికి ఆ హక్కు లేదని సుప్రీంకోర్టు తీర్పు చెప్పింది. ఓ కేసులో మధ్యప్రదేశ్ హైకోర్టు విధించిన బెయిల్ షరతును తోసిపుచ్చుతూ అది చాలా 'భారమైనద'ని వ్యాఖ్యానించింది. స్థిరాస్తులను పోలీసులు స్వాధీనం చేసుకోవడం న్యాయ సమ్మతం కాదని, ఆ చర్య పౌర హక్కులను హరిస్తుందని జస్టిస్ సీటీ రవి కుమార్, జస్టిస్ సందీప్ మెహతాతో కూడిన బెంచ్ తెలిపింది. కేసు పూర్వాపరాలలోకి వెళితే%ా% ఫిర్యాదుదారు ఒక భవనాన్ని నిర్మించగా అందులోకి ఎవరూ ప్రవేశించకుండా కొందరు వ్యక్తులు దానికి అడ్డుగా ఓ గోడను నిర్మించారు. పోలీసులు వారిని అరెస్టు చేసి జైలులో ఉంచారు. తమకు బెయిల్ మంజూరు చేయాలంటూ వారు హైకోర్టును ఆశ్రయించారు. జూలై 25న హైకోర్టు వారికి బెయిల్ మంజూరు చేసింది. అందుకు అనేక షరతులు విధించింది. వివాదాస్పద ఆస్తిని పోలీసులు స్వాధీనం చేసుకోవాలని, నిందితుల ఖర్చుతో గోడను కూల్చాలని, ఆ తర్వాత స్వాధీనం చేసుకున్న ఆస్తిని సదరు యజమానికి అప్పగించాలని షరతు పెట్టింది. కాగా ఈ బెయిల్ నిబంధనను సుప్రీంకోర్టు తోసిపుచ్చింది. స్థిరాస్తిని స్వాధీనం చేసుకునే హక్కు పోలీసులకు లేదని, అది న్యాయ సమ్మతం కాదని తేల్చింది.

# మద్యంతో కేటీఆర్ దీపావళి వేడుకలు

(మొదటి తరువాయి)

హాట్ కామెంట్స్ చేశారు. మంగళవారం మీడియాతో సీఎం రేవంత్‌రెడ్డి చిట్‌చాట్ చేశారు. మాకు దీపావళి అంటే చిచ్చు బుడ్లు.. వాళ్లకు మాత్రం సారా బుడ్లు' అని విమర్శించారు. దీపావళి దావత్ అలా చేస్తారని తమకు తెలియదని ఎద్దేవా చేశారు. ఏమీ చేయకపోతే రాజ్ పాకాల ఎందుకు పారిపోయారని ప్రశ్నించారు. ముందస్తు బెయిల్ ఎందుకు అడిగారని నిలదీశారు. ఇంటి దావత్‌లో క్యాసినో కాయిన్స్, విదేశీమద్యం ఎందుకని సీఎం రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. మూసీ పరివాహకంలో సమయం వచ్చినప్పుడు పాయాత్ర చేస్తా. అవసరమైతే వాడపల్లి నుంచి వికారాబాద్ వరకు పాదయాత్ర చేస్తా. భారాస అక్రమ సొమ్ముతో సామాజిక మాధ్యమాల్లో విష ప్రచారం చేస్తోంది. ఎంతో ఆలోచించి హైడ్రాను రంగంలోకి దించాం. హైడ్రాపై దేశమంతా తెలిసేలా భారాస ప్రచారం చేసింది. హైడ్రా వల్ల రియల్ ఎస్టేట్ పడిపోయిందనడం సరికాదు.. దేశ వ్యాప్తంగా రియల్ ఎస్టేట్ రంగంలో స్తబ్దత వచ్చింది. సినిమాల్లో రాజమౌళి, వర్మ.. ఇద్దరిది వేర్వేరు స్టయిల్. రాజకీయాల్లో నా స్టైల్ నాది.. కేటీఆర్ స్టైల్ కేటీఆర్‌ది. రాజకీయంగా కేసీఆర్ పనైపోయింది. రూ.7.50 లక్షల కోట్ల అప్పులు కేసీఆర్ మిగిల్చి వెళ్లారు. రుణమాఫీలో సాంకేతిక లోపాలు ఉన్నవి మాత్రమే ఆగాయి. 10 నెలల్లో 50వేల ఉద్యోగాలు ఇచ్చిన ఏకైక రాష్ట్రం తెలంగాణ.టీజీపీఎస్సీ నియామకాల్లో 90శాతం బీసీ, ఎస్సీ, ఎస్టీలకే. నాది చిన్నవయస్సు.. రాజకీయంగా ఇంకా భవిష్యత్తు ఉంది. అణచివేతతో ప్రజాగ్రహాన్ని మూటగట్టుకోలేను. అందరి విషయం లోనూ ప్రజాస్వామ్యబద్ధంగానే వ్యవహరిస్తాం అని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. ఫోన్ ట్యాపింగ్, కాళేశ్వరం, విద్యుత్ కొనుగోళ్లపై విచారణ జరుగుతోందని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. విచారణ విషయంలో కక్షసాధింపు ఉండదని తేల్చిచెప్పారు. దర్యాప్తు సంస్థల నివేదికల ఆధారంగానే చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. రాజకీయంగా నష్టం జరిగినా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నామని అన్నారు. ప్రజలకు చేయాలనుకున్న మేలు చేసి తీరతామని సీఎం రేవంత్‌రెడ్డి ఉద్ఘాటించారు. మూసీపై ముందడుగే.. వెనకడుగు వేసేది లేదని స్పష్టం చేశారు. నిర్ణయం తీసుకునే ముందే వెయ్యిసార్లు ఆలోచిస్తామని అన్నారు. నిర్ణయం తీసుకున్నాక వెనక్కి తగ్గేదే లేదని తేల్చిచెప్పారు. నవంబర్ 1వ తేదీన మూసీ పునరుజ్జీవం ప్రాజెక్టు పనులు మొదలు పెడుతున్నట్లు సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. తొలుత బాపూఘాట్ నుంచి పనులు ప్రారంభించనున్నట్లు చెప్పారు. నవంబరులో ప్రాజెక్టు పనులకు టెండర్లు పిలుస్తామని చెప్పారు. ప్రాజెక్టు పనులపై ప్రతిపక్షాలతో చర్చలకు సిద్ధమన్నారు. త్వరలో అఖిలపక్ష సమావేశం నిర్వహించనున్నట్లు సీఎం తెలిపారు. భారాస నేతలు మూసీ పునరుజ్జీవంపై అభ్యంతరాలను తెలియజేయాలి. నన్ను కలవడానికి ఇబ్బంది అయితే మంత్రులు, అధికారులను కలిసి చెప్పొచ్చు. బాపూఘాట్ నుంచి వెనక్కి 21 కి.మీ అభివృద్ధి చేస్తాం. మల్లన్న సాగర్ నుంచి మూసీకి నీరు తరలిస్తాం. మల్లన్నసాగర్ నుంచి గోదావరి నీటి తరలింపునకు నవంబరులో టెండర్లు పిలుస్తాం. మూసీ అభివృద్ధి అధ్యయనానికి నగర ప్రజాప్రతినిధులను పంపుతాం. నగర ఎమ్మెల్యేలు, కార్పొరేటర్లను సియోల్‌కు పంపుతాం. మూసీ పునరుజ్జీవంపై కావాలనే చర్చకు తెరలేపాను. ఈ చర్చ కారణంగా ప్రజలకు అవగాహన కలిగింది. మూసీని బాగు చేసేవాడొకడు వచ్చాడని ప్రజలకు తెలిసింది. ఈ ప్రాజెక్టు ద్వారా పర్యాటకం అభివృద్ధి చెందుతుందని సిఎం రేవంత్ వివరించారు. మూసీ కోసం భూములిచ్చేవారికి వందశాతం సంతృప్తి చెందేలా ప్యాకేజీ ఇస్తాం. ప్రజలను కష్టపెట్టి భూములు తీసుకోబోం. .బాపూఘాట్ దగ్గర బ్రిడ్జి కం బ్యారేజీ నిర్మిస్తామని తెలిపారు. బాపూఘాట్ దగ్గర అభివృద్ధి కోసం ఆర్మీ స్థలం అడిగామని చెప్పారు.15 రోజుల్లో ఎస్టీపీలకు టెండర్లు వేస్తామని తెలిపారు. మూసీ వెంట అంతర్జాతీయ వర్సిటీ, గాంధీ ఐడియాలజీ సెంటర్..రీక్రియేషన్ సెంటర్, నేచర్ క్యూర్ సెంటర్ ఏర్పాటు చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి వెల్లడించారు. మల్లన్న సాగర్ నుంచి గోదావరి జలాలను తెచ్చి గండిపేటలో పోస్తామని తెలిపారు. దీనికి సంబంధించి ట్రంక్ లైన్ కోసం నవంబర్ మొదటి వారంలో టెండర్లు పిలుస్తామని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. ప్రాజెక్టును ఎన్జీవోలు వ్యతిరేకిస్తే అర్థం ఉంది. పదేళ్లు అధికారంలో ఉన్న భారాస ఎందుకు వ్యతిరేకిస్తుందో అర్థం కావట్లేదు. కేటీఆర్ ప్రపంచస్థాయి మేధావిని అనుకుంటారు. మూసీని బాగు చేసే అంశంలో కేటీఆర్ తన ఆలోచనలు చెప్పొచ్చు. అంతర్జాతీయ అవగాహన ఉన్న ఆయనకు మూసీని ఎలా బాగు చేయాలో తెలియదా? ఈ ప్రాజెక్టుపై కేటీఆర్ నుంచి సలహాలు ఆహ్వానిస్తున్నా. కేటీఆర్, హరీశ్‌రావు, ఈటల తమ ప్రతిపాదనలు తెలపాలి. నేను ఫుట్‌బాల్ ప్లేయర్‌ని.. గేమ్ ప్లాన్‌పై నాకు స్పష్టత ఉంది. 55 కి.మీ మూసీ పునరుజ్జీవం పూర్తయితే అద్భుతనగరం ఆవిష్కృతమవుతుందని వివరించారు. ముఖ్యమంత్రి అవ్వాలనుకున్న నా కల నెరవేరింది. ముఖ్యమంత్రి పదవి కంటే పెద్ద కలలు నాకు వేరే ఏమీ లేవు...అందువల్ల వచ్చిన అవకాశంతో మంచి చేయాలన్న సంకల్పంతో ఉందుకు సాగుతున్నామని అన్నారు. కేసీఆర్ రాష్ట్రాన్ని అప్పులపాలు చేసినా.. నేను రుణమాఫీ చేశా. ప్రభుత్వ ఉద్యోగులకు ఒకటో తేదీన జీతాలు ఇస్తున్నాం. సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాం.. ఫీజు రీయింబర్స్ మెంట్ చేశాం అని అన్నారు.

# 70 ఏళ్లు పైబడ్డ వారికి ఆయుష్మాన్ భారత్

(మొదటి తరువాయి)

పథకానికి ప్రధాని మోదీ శ్రీకారం చుట్టారు. కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆరోగ్య రంగానికి సంబంధించిన పలు అభివృద్ధి కార్యక్రమాలతో పాటు, గర్భిణులు, చిన్నారుల వ్యాక్సినేషన్ కోసం ఉద్దేశించిన యూ–విన్ పోర్టల్ ను కూడా ఈ సందర్భంగా ప్రారంభించారు. దేశవ్యాప్తంగా ఆరు కోట్లమంది సీనియర్ సిటిజన్లకు ఈ పథకం ద్వారా లబ్ధి చేకూరుతుందని అంచనా. ఆయుష్మాన్ కార్డు ఉన్న వృద్ధులు కుటుంబ ప్రాతిపదికన ఏటా రూ.5 లక్షల వరకు వైద్య సదుపాయం పొందుతారు. దీనికింద దరఖాస్తు చేసుకున్న వృద్ధులకు కొత్త కార్డులు అందిస్తారు. ఇప్పటికే ఆయుష్మాన్‌భారత్ పరిధిలో ఉన్న వృద్ధులకు ఇప్పుడు రూ.5 లక్షల అదనపు కవరేజీ లభిస్తుంది. కుటుంబంలో 70 ఏళ్లపైబడిన వారు ఇద్దరు ఉంటే వారికి సగం, సగం ప్రయోజనం వర్తిస్తుంది. ప్రైవేటు వైద్యఆరోగ్య బీమా, కార్మిక రాజ్య బీమా కింద ప్రయోజనం పొందుతున్నవారూ ఈ రూ.5 లక్షల ప్రయోజనం పొందొచ్చు. పథకంలో లబ్ది పొందేందుకు పీఎంజేఏవై పోర్టల్ లేదా ఆయుష్మాన్ యాప్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు. ఆయుష్మాన్ కార్డు సిద్ధమైన తర్వాత అధికారిక ఆమోదం లభించిన వెంటనే బీమా కార్డును డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఆధార్‌లో నమోదైన వయసు ఆధారంగా దరఖాస్తు చేసుకోవచ్చు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ ..రాజకీయ ప్రయోజనాలను ఆశించే ఆయుష్మాన్ భారత్ హెల్త్ ఇన్సూరెన్స్ స్కీమ్ ను ఢిల్లీ , పశ్చిమబెంగాల్ ప్రభుత్వాలు అమలు చేయడం లేదని అన్నారు. ఢిల్లీ, పశ్చిమబెంగాల్‌లో 70 ఏళ్లు దాటిన వారికి సేవలందించ లేకపోతున్నందుకు వారికి తాను క్షమాపణలు చెప్పుకుంటున్నానని అన్నారు. ఆయుష్మాన్ యోజనలో ఆ రెండు రాష్ట్ర ప్రభుత్వాలు చేరలేదనీ, రాజకీయ వృత్తికి సంబంధించిన అడ్డుగోడల కారణంగా వారికి తాను సేవ చేయలేకపోతున్నానని ఆవేదన వ్యక్తం చేశారు.

# 6 నుంచి సామాజిక, ఆర్థిక, కుల గణన సర్వే

(మొదటి తరువాయి)

రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని ఆయన తెలిపారు. మంగళవారం సచివాలయం కేంద్రంగా జరిగిన అన్ని జిల్లా కలెక్టర్ల వీడియో కాన్ఫరెన్స్‌లో ఉప ముఖ్యమంత్రి ఖమ్మం జిల్లా నుండి పాల్గొన్నారు. ఈ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని ఉప ముఖ్యమంత్రి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో వివిధ జిల్లాల కేంద్రాల నుండి రాష్ట్ర మంత్రులు శ్రీ దుద్దిళ్ల శ్రీధర్ బాబు, శ్రీ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి, శ్రీ దామోదర్ రాజనర్సింహ, శ్రీ పొన్నం ప్రభాకర్, శ్రీమతి డి.అనసూయ (సీతక్క), శ్రీ జూపల్లి కృష్ణారావు, శ్రీ తుమ్మల నాగేశ్వరరావు పాల్గొన్నారు. సచివాలయం నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ఆర్థిక శాఖ ముఖ్యకార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, ఉప ముఖ్యమంత్రి స్పెషల్ సెక్రటరీ కృష్ణ భాస్కర్ , సమాచార, పౌర సంబంధాల శాఖ ప్రత్యేక కమిషనర్ ఎస్. హరీష్ తదితరులు పాల్గొన్నారు. భారత రాజ్యాంగం మన సమాజంలో సమానత్వాన్ని సాధించడం లక్ష్యంగా పెట్టుకుందని, ఆ లక్ష్యం మేరకు రాష్ట్రంలో వివిధ జాతుల సామాజిక, ఆర్థిక, ఆదాయ విద్యా, రాజకీయ స్థితిగతులను తెలుసు కోవాల్సిన అవసరం ఉందని, అప్పుడే మనం మన సమాజంలో సమానత్వం కోసం విధానాలను రూపొందించగలమని ఆయన అన్నారు. రాష్ట్రంలో సామాజిక సర్వే ఈ ఉదాత్తమైన లక్ష్యాన్ని సాకారం చేసుకుంటుందని ఉప ముఖ్యమంత్రి పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్లుగా మీ అందరికీ ప్రాధాన్యత ఉన్నదని, తమతమ జిల్లాలో లక్షలాది మంది ప్రజానీకానికి న్యాయం చేసేందుకు మీ సేవలు ఒక ప్రాతిపదికగా ఉంటుందని ఉప ముఖ్యమంత్రి అన్నారు. జిల్లా కలెక్టర్లు సర్వే ను పకడ్బందీగా నిర్వహించాలని ఆయన ఆదేశించారు. కలెక్టర్లు ఎన్యుమరేటర్లుగా ఉపాధ్యాయుల సేవలను వినియోగించుకోవాలని ఆయన పేర్కొన్నారు. వ్యక్తిగతంగా పర్యవేక్షించించడం, ప్రతి ఎన్యుమరేటర్‌కు ఎన్యుమరేషన్ బ్లాక్ మ్యాప్, గృహ సర్వే షెడ్యూల్, ఎన్యూమరేటర్స్ మాన్యువల్ అందే విధంగా చూసుకోవాలని కలెక్టర్లకు సూచించారు. ఎన్యుమరేటర్లకు సమర్థవంతంగా శిక్షణ ఇవ్వాలని, వారికి కేటాయించిన సర్వే షెడ్యూల్‌లో చేర్చబడిన 50 ప్రశ్నలపై పూర్తి అవగాహన ఉండే విధంగా జిల్లా కలెక్టర్లు వారికి శిక్షణ ఇవ్వాలని ఉప ముఖ్యమంత్రి సూచించారు. ఎన్యూమరేటర్లు ముందుగా ఇంటి జాబితాను పూర్తి చేసి, పాఠశాల వేళల తర్వాత ప్రతిరోజూ 5–7 ఇళ్లను సందర్శించడం ద్వారా ఇంటి షెడ్యూల్‌ను ప్రారంభించాలని, సర్వేలో నిర్వహణను పటిష్టంగా చేపట్టి నాణ్యమైన అవుట్‌పుట్ పొందడానికి అవసరమైన సమయాన్ని కేటాయించాలని ఆయన పేర్కొన్నారు. ఎన్యుమరేటర్లు, సూపర్‌వైజర్లు, ఇతర సిబ్బందికి ఆకర్షణీయమైన వేతనం చెల్లించాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు ఆయన తెలిపారు. సర్వే ను నిర్వహించడంలో క్షేత్ర స్థాయిలో గ్రామాలు, పట్టణాలను సందర్శించాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. సర్వే నిర్వహణపై ప్రతి రోజు పర్యవేక్షక సిబ్బందితో సమీక్ష నిర్వహించాలని అన్నారు. సర్వే గురించి టామ్ టామ్ బీట్ ద్వారా ప్రతి గ్రామంలో ప్రకటించాలని అన్నారు. సామాజిక కుల గణనను ప్రచారం చేయడానికి మీడియాను సమర్థవంతంగా ఉపయోగించాలని ఉప ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

# ఎనుముల కాదు..ఎగవేతల రేవంత్ రెడ్డి

(మొదటి తరువాయి)

తెలంగాణ అంటేనే ల పోరాటాల గడ్డ, చంద్రబాబు, వైఎస్ మీద పోరాటం చేసినోళ్లమని గుర్తు చేశారు. వనపర్తిలో నిర్వహించిన రైతాంగ, ప్రజా నిరసన సదస్సులో హరీశ్‌రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదివేల మంది స్వచ్ఛందంగా తరలిరావడం చూస్తే రేవంత్ రెడ్డి ప్రభుత్వం మీద రైతులు ఎంత ఆగ్రహంగా ఉన్నారనే దానికి నిదర్శనమన్నారు. డిసెంబర్ 9న రుణమాఫీ చేస్తా అన్నడు చెయ్యలేదని.. పార్లమెంట్ ఎన్నికల్లో పంద్రాగస్టు వరకు చేస్తామని మాట తప్పారన్నారు. ఈయన చెబితే నమ్మరని దేవుళ్ల మీద ఒట్లు వేసిండని.. కురుమూర్తి, జోగులాంబ అమ్మవారు, లక్ష్మీనరసింహస్వామిపై ఒట్లు వేసి మాట తప్పారని హరీష్ రావు మండిపడ్డారు. రూ.45వేలకోట్లని.. రూ.29వేలకోట్లు అని.. రూ.17వేల కోట్లు చేసినట్లుగా ప్రచారం చేశారన్నారు. సగం మందికి సైతం రుణమాఫీ కాలేదన్నారు. కేసీఆర్ అందరికీ రైతుబంధు ఇస్తే నిబంధనలు పెట్టి రుణమాఫీ ఎగవేశారన్నారు. పాలకుడు దేవుళ్లపై ఒట్లుపెట్టి మాట తప్పితే రాష్ట్రానికి అరిష్టం అవుతుందని తాను దేవుడి దగ్గరకి వెళ్లానన్నారు. ప్రజల్ని కాపాడు.. పాపాత్ముడిని క్షమించమని వేడుకున్నానన్నారు. దానికి కూడా నా మీద కేసులు పెట్టారన్నారు. మోసం చేసినవు నీ పేరు ఏనుముల రేవంత్ రెడ్డి కాదు ఎగవేతల రేవంత్ రెడ్డి అన్నానన్నారు. పది నెలలు అయ్యింది మేనిఫెస్టోలో చెప్పినవి అమలు చేయలేదు అంటే బేగంబజార్ పోలీస్‌స్టేషన్‌లో కేసులు పెట్టారన్నారు. బిడ్డా రేవంత్ రెడ్డి నువ్వు నా మీద ఎన్ని కేసులు పెట్టినా.. నీ హామీలు అమలు చేసేదాకా నిన్ను ఎనుముల రేవంత్ రెడ్డి కాదు, ఎగవేతల రేవంత్ రెడ్డి అని పిలుస్తానని స్పష్టం చేశారు. రైతుబంధు, రుణమాఫీ, బీమా పేరిట రూ.1.50లక్షల కోట్లు కేసీఆర్ రైతులకు ఇచ్చిండు కానీ రేవంత్ రెడ్డి రుణమాఫీ అని చెప్పి పచ్చి మోసం చేసిండు. అన్ని పంటలకు బోనస్ అని చెప్పి, సన్నాలకు అని మాట తప్పాడు డెడ్‌లైన్, పేపర్ హెడ్‌లైన్ మారినయన్నారు.

# దీపావళి కానుకగా ఇందిరమ్మ ఇళ్లు

(మొదటి తరువాయి)

జిల్లా తిరుమలాయపాలెం లో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా మీడియాతో మంత్రి మాట్లాడారు. డిసెంబర్‌లోపే రూ.13 వేల కోట్ల రుణమాఫీ అమలు చేస్తాం అని అన్నారు. అర్హత ఉన్న పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లను దీపావళి కానుకగా ఇవ్వబోతున్నాం. నాడు రాజశేఖర్ రెడ్డి ఉన్నప్పుడు ఎలా ఇళు కట్టించారో ఇప్పుడూ అలాగే ఇస్తాం అని హామీ ఇచ్చారు. రైతులు తీసుకొచ్చిన పత్తిలో కోత విధిస్తే సహించేది లేదని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. వేబ్రిడ్జి కాటాలో తేడా వస్తే మిల్లు సీజ్ చేయిస్తామని హెచ్చరించారు. ఈ సంవత్సరం అధిక వర్షాలతో రైతులు పత్తి పంట నష్టపోయారు. అయితే రైతులకు నష్టం రాకుండా తొమ్మిది సీసీఐ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామని మంత్రితెలిపారు. ఇది రైతు పక్షపాత ప్రభుత్వం. వారికి ఎక్కడా ఇబ్బంది కలగకూడదని విప్లవాత్మక మార్పులు చేశాం. ఇప్పటికే రూ.18వేల కోట్ల రుణమాఫీ చేశాం. రుణమాఫీపై ప్రతిపక్షాలు కారుకూతలు కూస్తున్నాయి. సన్నరకం వడ్లకు రూ.500 బోనస్ ఇస్తామని చెప్పాం.. ఇవ్వబోతున్నాం. ధాన్యంలో తేమ శాతం కోసం ఎండబెట్టుకుని తీసుకెళ్లాలి. సీసీఐ నిబంధనల ప్రకారం రైతులు పత్తిని తీసుకురావాలి. కొనుగోలు కేంద్రాల వద్ద సమస్యలను రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకురావాలి. రైతులు ఫిర్యాదు చేస్తే అధికారులపై చర్యలు తీసుకుంటాం. అన్నదాతలకు ఎక్కడా నష్టం కలగకుండా చూడాలి. వారి అవసరాలు, కష్టాలు తీర్చాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని పొంగులేటి అన్నారు.

# దీపావళి వేడుకలు అయోధ్య సిద్ధం

(మొదటి తరువాయి)

ఏకంగా 25 లక్షల దీపాలు ఒకేసారి వెలిగించి గిన్నిస్ వరల్డ్ రికార్డు సృష్టించింది. అయితే ఈ ఏడాది 28 లక్షల దీపాలతో కొత్త ప్రపంచ రికార్డు నెలకొల్పాలని యూపీ ప్రభుత్వం భావిస్తోంది. ఇందులో భాగంగానే అక్టోబర్ 30న జరిగే దీపోత్సవ్ వేడుకలకు అయోధ్యా నగరి ముస్తాబవుతోంది. సరయూ నదీ తీరంలో దీపోత్సవానికి ముమ్మరంగా ఏర్పాట్లు చేస్తున్నారు. మొత్తం 51 ఘాట్‌లలో ఒకేసారి 28 లక్షల దీపాలు వెలిగించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. 30 వేల మంది వాలంటీర్లు ఈ దీపోత్సవం కార్యక్రమంలో భాగం కానున్నారు. ఇక రామ మందిరం నిర్మాణం తర్వాత తొలి సారి జరుగుతున్న దీపావళి పండుగ కావడంతో ఈ దీపోత్సవాన్ని మరింత అద్భుతంగా నిర్వహించాలని యూపీ సర్కార్ భావిస్తోంది. ఇందులో భాగంగానే రామ మందిర సముదాయాన్ని పూలు, విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరి స్తున్నారు. బుధవారం సాయంత్రం 6:30 గంటలకు యూపీ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్.. సరయూ హారతి ఇస్తారు. అనంతరం నది ఒడ్డున దీపోత్సవం కార్యక్రమాన్ని ప్రారంభిస్తారు. ఈ కార్యక్రమానికి గిన్నిస్ వరల్డ్ రికార్డ్ ప్రతినిధులు హాజరుకానున్నారు. ఈ కార్యక్రమాన్ని మొత్తం డ్రోన్ కెమెరాలతో చిత్రీకరిస్తూ దీపాలను లెక్కించనున్నారు. ఈ దీపోత్సవానికి అన్ని శాఖల మంత్రులు, ప్రభుత్వ అధికారులు హాజరుకానున్నారు. కార్యక్రమం అనంతరం లేజర్ షో ఏర్పాటు చేశారు.

# యువత తలచుకుంటే అద్భుతాలే

(మొదటి తరువాయి)

శాంతిభద్రతలు సరిగా లేకుంటే దేశంలోకి పెట్టుబడులు రావని, తీవ్రవాదులను కఠినంగా శిక్షిస్తున్నామన్నారు. విద్యుత్ ఉత్పత్తి పెంచి అన్ని రంగాల్లో అభివృద్ధికి కృషి చేస్తున్నామని, విద్యుత్ కొరత లేకుండా చర్యలు తీసుకున్నామని, వ్యవసాయ విధానంలో పెను మార్పులు తీసుకొచ్చామన్నారు.

## బూతుపురాణంలో
# కేసీఆర్ కుటుంబ దిట్ట

(మొదటి తరువాయి)

ఆ మేరకు మాజీ సీఎం కేసీఆర్ కుటుంబంపై బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. బూతులు తిట్టేవాడు నోటీసిస్తే దానికి విలువ ఉంటుందా. నేనెప్పుడూ తిట్టలేదు.. కేవలం విమర్శ మాత్రమే చేశాను. కేటీఆర్ పంపిన నోటీసుకు నేను సమాధానం కూడా ఇచ్చాను.. అంతేకాదు నోటీసుకు నోటీసు కూడా ఇచ్చానని తెలిపారు. అలాగే జన్వాడ ఫామ్ హౌస్ ఘటనకు సంబంధించి కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపైనా కేంద్రమంత్రి విమర్శలు గుప్పించారు. ఫామ్ హౌస్‌లో దావతులు పెట్టడానికి సిగ్గుండాలని అన్నారు. దసరాకి దావతులు చేసుకుంటారు... దీపావళికి ఎవరైనా దావతులు చేసుకుంటారా. దీపావళికి దావతులు కాదు.. లక్ష్మి పూజలు చేసుకోవాలని అంటూ హితవుపలికారు. తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీని నామరూపాలు లేకుండా చేస్తామన్నారు. పోలీసులు దాడి చేసినప్పుడు రాజ్ పాకాల పోలీసులు పక్కనే ఉన్నారని.. తర్వాత మాయమైపోయాడన్నారు. ఫామ్ హౌస్‌లో కేసీఆర్ కొడుకు కుటుంబ సభ్యులను తప్పించింది ఎవరని ప్రశ్నించారు. చివరికి కొండను తవ్వి ఎలుకను కూడా రేవంత్ సర్కార్ పట్టలేకపోయిందంటూ కేంద్రమంత్రి బండి సంజయ్ ఎద్దేవా చేశారు. తెలంగాణలో ఆర్ కే హెచ్ సర్కార్ నడుస్తోందని అంటే...రేవంత్, కేటీఆర్, హరీష్ రావు అంటూ వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్‌లో బావా బామ్మర్దుల పంచాయతీ నడుస్తోందన్నారు. కేసీఆర్ కొడుకుకి ట్విట్టర్ టిల్లు అని పేరు పెట్టినట్లు తెలిపారు. తెలంగాణలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు రెండూ ఒకటే అని అన్నారు. రేవంత్ రెడ్డి, కేసీఆర్ కొడుకు ఇద్దరూ ఒకటే అని.. తనకు భయపడి కేసీఆర్ కొడుకు నోటీసు ఇచ్చారన్నారు. పార్టీ నాయకులకు, కార్యకర్తలకు ఏమైనా అయితే కేసీఆర్ మాట్లాడరని.. జైలుకు వెళ్లినా స్పందించరన్నారు. కానీ కేసీఆర్ కొడుకు బావమరిదికి ఏమైనా అయితే మాత్రం.. డీజీపీతో మాట్లాడతారా అంటూ మండిపడ్డారు. కాంగ్రెస్‌ను, బీఆర్ఎస్‌ను ధీటుగా ఎదుర్కొనే పార్టీ కేవలం బీజేపీ మాత్రమే అని స్పష్టం చేశారు. అలాగే రేవంత్ సర్కార్‌పై బండి సంజయ్ నిప్పులు చెరిగారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలు అమలు చేయకపోతే మెడలు వంచుతామన్నారు. మూసీ ప్రక్షాళనకు తాము వ్యతిరేకం కాదని.. మూసీ పేరుతో పేదలు ఉసురు పోసుకుంటే ఊరుకోమని హెచ్చరించారు. ఈ విషయంలో కాంగ్రెస్ పార్టీని వెంటాడుతాం.. వేటాడుతామన్నారు. మంగళవారం విశాఖకు చేరుకున్న బండి సంజయ్ బీజేపీ ఫ్లోర్ లీడర్ విష్ణుకుమార్ రాజును పరామర్శించారు. ఇటీవల విష్ణుకుమార్ రాజు మోకాలి ఆపరేషన్ చేయించుకున్నారు. ఈ క్రమంలో ఉదయం ఆయన నివాసానికి చేరుకున్న బండి సంజయ్ ఆరోగ్య పరిస్థితిపై ఎలా ఉంది అని విష్ణు కుమార్ రాజును అడిగి తెలుసుకున్నారు.


# సంపాదకీయం

## లోక్‌పాల్ ఏర్పాటు... దర్యాప్తు సంస్థలకు స్వయంప్రతి

దర్యాప్తు సంస్థలంటే ప్రతి ఒక్కరికి భయం ఉండాలి. కానీ ఇప్పుడా భయం లేకుండా పోయింది. ఎందుకంటే రాజకీయ అవినీతికి సంబంధించి ఒక్క కేసులో కూడా దోషులకు శిక్షలు పడ్డ దాఖలాలు లేవు. దర్యాప్తు సంస్థల నిజాయితీ కూడా లోపించింది. ఏ కేసును కూడా పక్కాగా విచరణ చేసి ధృవీకరించలేకపోతున్నారు. దెబ్బతిన్న దర్యాప్తు సంస్థల ప్రతిష్టను పునరుద్ధరించాలి. అలాగే ప్రజల్లో కోల్పోయిన విశ్వాసాన్ని నిల బెట్టాలి. అంతకన్నా ముఖ్యంగా ప్రజాతంత్ర, రాజ్యాంగ బద్ధ సంస్థలను నిర్వీర్యం చేసేందుకు ఇంతకాలం జరిగిన ప్రయత్నాలను ఇకముందు సాగకుండా చూడాలి. రాజ్యాంగ సంస్థలను, జవాబుదారీతనాన్ని, పారదర్శక తను, ప్రజా స్వామ్యాన్ని కాపాడుకోగలం అన్న నమ్మకాన్ని కల్పించాలి. గతంలో అధికారుల అవినీతి వ్యవహారం కూడా సిబిఐ పరువునే కాకుండా మోడీ ప్రభుత్వ ప్రతిష్టను కూడా మంటకలిపాయి. అందువల్ల ఇలాంటి వ్యవహారాలు ఇక ముందు సాగకుండా మొత్తం వ్యవహారాలను సమీక్షించి దర్యాప్తు సంస్థలను బలోపేతం చేయాలి. నిబద్దత కలిగిన, నిఖార్సయిన అధికారులను నియమించాలి. ఆయా సంస్థలు ప్రజల్లో విశ్వాసం కోల్పోయే ప్రమాదం లేకుండా జాగ్రత్త పడాలి. లోక్‌పాల్ సంస్థను ఏర్పాటు చేసి దాని ఆధ్వర్యంలో కేసులు దర్యాప్తు చేపట్టడం ద్వారా కేంద్రం తన నిజాయితీని నిరూపించుకోవాలి. రాజకీయ అవినీతి నిర్మూలనకు లోక్‌పాల్ ఒక్కటే శరణ్యం. దీనికి కసరత్తు చేయాలి. ఎవరు అవినీతికి పాల్పడినా లోక్‌పాల్ పరిధిలోకి తీసుకుని రావాలి. ఇప్పటికే ఆయా రాష్ట్రాల సిఎంలు, పలు రాజకీయ పార్టీల నేతలపై జరుగుతున్న దాడులపై ఆరోపణలుఉన్నాయి. బెదిరింపులకు పాల్పడుతున్నారని టిఆర్ఎస్, తృణమూల్, ఆప్ కాంగ్రెస్ తదితర పార్టీలో నిత్యం ఆరోపిస్తున్నాయి. అంతేగాకుండా మీా సిబిఐకి బెదరమన్న అల్టిమేటం ఇస్తున్నాయి. ఇలా దర్యాప్తు సంస్థల ప్రతిష్ట దెబ్బతినకుండా, పటిష్టంగా స్వతంత్రగా పనిచేసేలా చేయడం ప్రభుత్వ విధి. అందుకు తగువిధంగా ప్రయత్నాలు చేయాలి.గత దశాబ్ద కాలంలో అంటే మోడీ హయాంలో నమోదైన ఇడి, సిబిఐ కేసుల్లన్నీ నీరుగారి పోతున్నాయి.ఈ కారణంగా చట్టానికి వ్యతిరేకంగా ఏ పని చేసినా శిక్ష తప్పదన్న భయం లేకూండా పోతోంది. అయితే ఇటీవల కేంద్ర దర్యాప్తు సంస్థలను అధికార పార్టీ తన స్వార్థం కోసం వినియోగించుకుటోందన్న భావన ఉంది. బిజెపి దీనిని తనకు అనుకూలంగా మలచుకుందన్న ఆరోపణలు ఉన్నాయి. విపక్ష పార్టీలు పని గట్టుకుని దీనిపై ఆరోపణలు చేస్తూనే ఉన్నాయి. దీనికి తగ్గట్లుగా దర్యాప్తు సంస్థల పనితీరు కూడా ఉంది.నిజానికి దర్యాప్తు సంస్థలను స్వతంత్రంగా పనిచేసుకోనివ్వాలి. రాజకీయాలకు అతీతంగా నడుచుకునేలా చేయాలి. అలా చేస్తేనే రాజకీయ పార్టీలకు కూడా భయం ఉంటుంది. అలాగే కేంద్ర దర్యాప్తు సంస్థల్లో అవినీతి ,అక్రమాలకు తావు లేకుండా స్వతంత్రంగా పసనిచేసుకునేలా చేయాలి. సుప్రీంకోర్టు తరహాలో స్వతంత్రంగా దర్యాప్తు సంస్థలను బలోపేతం చేయాలి. నిజాయితీ లేని అధికారుల కారణంగా సిబిఐ లాంటి సంస్థపైనా విమర్శలు వస్తున్నాయి. నిజానికి కేంద్రం ఆధీనంలోని ఇడి,సిబిఐ, విజిలెన్స్, ఐబి, రా వంటి దర్యాప్తు సంస్థలను పటిష్టంగా ఉంచాలి. వాటిని రాజకీయాలకు అతీతంగా పటిష్టం చేయాలి. వాటంతట అవి సమర్థంగా పని చేసేలా అందులో రాటుదేలిన సమర్థులైన అధికారులను చేర్చాలి. కానీ అలా జరగడం లేదు. కాంగ్రెస్ హయాంలో ఈ సంస్థలను దిగజార్చారు. వాటిని రాజకీయ స్వప్రయోజనాలకు ఉపయోగిం చుకున్నారు. రాజకీయ నాయకుల ప్రమేయలం వల్ల దేశ ప్రతిష్టను దెబ్బతీస్తుందన్న జ్ఞానం అధికారులకు లేకపోవడం దారుణం కాక మరోటి కాదు. దర్యాప్తు సంస్థలు అవినీతి కేంద్రాలుగా మారితే విదీశీయుల దృష్టిలో మనం ఎంతగా పలుచన అవుతామో గమనించడం లేదు. నీతి, నిజాయితీ, నిష్పాక్షికత, విశ్వసనీయతకు మారు పేరుగా నిలవాల్సిన అత్యున్నత కేంద్ర నేర దర్యాప్తు సంస్థ రాజకీయ ఆశ్రిత పక్షపాతం, అవినీతి, అక్రమాలకు అడ్డాగా మారడం ఆందోళన కలిగిస్తోంది. దేశంలోనే అత్యున్నతమైన ఈ దర్యాప్తు సంస్థలో గతంలో చోటుచేసుకుంటున్న కొన్ని పరిణామాలు సిబిఐ విశ్వసనీయతనే ప్రశ్నార్థకం చేసాయి. వృత్తి నైపుణ్యం, సామర్థ్యం ప్రాతిపదిక కాకుండా తనకు నచ్చిన వారిని, కళంకితులను ఉన్నత స్థానాల్లోకి చొప్పించి ఈ సంస్థ ప్రతిష్టను దెబ్బతీసేందుకు కాంగ్రెస్ హయాంలో మొదలైన ప్రయత్నాలు మోడీ హయాంలో కూడా కొనసాగుతున్నాయి. చాలా కాలంగా ఇలాంటి నియామకాల కారణంగా సంస్థ ప్రతిష్ట బజారున పడింది. రాజ్యాంగం పైన, రాజ్యాంగ విలువల పైన, పార్లమెంటరీ ప్రజాస్వామ్య సంస్థలపైన వీసమెత్తు కూడా గౌరవం లేని నేతలు ప్రధానులు కావడంతోనే సిబిఐ తాబేదారు సంస్థగా మారింది. ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం దీనిని సంస్కరించడం ద్వారా సిబిఐని ఇతర దర్యాప్తు సంస్థలను బలోపేతం చేయాలి. ఈ సంస్థలు ఎలాంటి కేసునైనా సమర్థంగా దర్యాప్తు చేయగలగాలి. ఎపిలో కడపకు చెందిన మాజీ ఎంపి వివేకా నందరెడ్డి హత్య కేసులో సిబిఐ దర్యాప్తులో పురోగతి కనిపించడం లేదు. ఈ కేసులో దర్యాప్తు నత్తనడకన జరగడం, హత్యకు గల కారణాలు గుర్తించకపోవడంతో సంస్థ పనితీరుపై అనుమానాలు కలుగుతున్నాయి. కొందరు అధికారుల తీరు కారణంగా కూడా సంస్థ ప్రతిష్ట మసకబారగలదు. దివంగత ప్రధాని ఇందిరాగాంధీ హయాం నుంచే పాలకపార్టీ ప్రత్యర్థులను వేధించడానికి సిబిఐని ఒక పావుగా కేంద్రం వాడుకుంటూ వచ్చింది. అధికారంలో ఉన్న పెద్దల కనుసన్నల్లో దర్యాప్తులు సాగుతున్నాయి. రాజకీయ వ్యతిరేకులను లోపలేయడం కోసం మాత్రమే సిబిఐ పనిచేస్తుందా అన్న రీతిలో కేసుల తీరు ఉంటోంది. ఇలా చేయడం అలవాటు చేసుకున్న సిబిఐకి మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మరింత విమర్శలను మూటగట్టుకుంది. విపక్షాలను వేధించడానకే సిబిఐ పనిచేస్తోందన్న విమర్శలు ఇటీవల ఎక్కువయ్యాయి. ఎందుకంటే కాంగ్రెస్ కంటే భిన్నంగా మోడీ ఉంటారను కున్నా.. ఉండలేక పోతున్నారు.

# భారత్-జర్మనీ హరిత భాగస్వామ్యం


జర్మనీ ఛాన్సలర్ ఓలాఫ్ షోల్జ్ ఈ నెల 25, 26, 27 తేదీలలో భారత్‌లో పర్యటించిన సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో సమావేశమై ద్వైపాక్షిక సంబంధాలను సమగ్రంగా పెంపొందించుకునే లక్ష్యంతో విస్తృత చర్చలు జరిపారు. ఆసియా -పసిఫిక్ కాన్ఫరెన్స్ ఆఫ్ జర్మన్ బిజినెస్ 2024 సదస్సును ఇరువురూ సంయుక్తంగా ప్రారంభించారు. 7వ ఇండో%-%జర్మన్ కన్సల్టేషన్స్‌ను ఆరంభించారు. ఛాన్సలర్ ఓలాఫ్ షోల్జ్ నాయకత్వంలో జర్మన్ కేబినెట్ ఈ నెల 16న సమున్నత ఆశయాలు, లక్ష్యాలతో కూడిన 'ఫోకస్ ఆన్ ఇండియా' వ్యూహాన్ని ఆమోదించింది. ఇది భారత్%-%జర్మనీ సంబంధాలలో గుణాత్మక మార్పులకు దోహదం చేయగలదనే ఆశాభావం ఇరు దేశాలలోనూ వ్యక్తమవుతోంది. భారత్%-%జర్మనీ వ్యూహాత్మక భాగస్వామ్యానికి ఈ ఏడాదితో 25 సంవత్సరాలు పూర్తవుతాయని, రాబోయే 25 ఏళ్లలో ఈ భాగస్వామ్యం మరిన్ని శిఖరాలను అధిరోహించి, మరింత ఔన్నత్యాన్ని సంతరించుకోగలదని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. రెండు శక్తిమంతమైన ప్రజాస్వామ్య వ్యవస్థలు, అగ్రగామి ఆర్థిక వ్యవస్థలు ప్రపంచ శ్రేయస్సుకు పరస్పరం ఎలా సహకరించుకోగలవో 'ఫోకస్ ఆన్ ఇండియా' వ్యూహ ప్రణాళిక విశదం చేస్తుందని ఆయన అన్నారు. ధరిత్రి జీవ వైవిధ్యాన్ని, వాతావరణాన్ని సంరక్షించడంలోను ఐక్యరాజ్యసమితి 2020 ఎజెండా నిర్దేశించిన సుస్థిరాభివృద్ధి లక్ష్యాల పరిపూర్తిలోను భారత్ ఒక కీలక పాత్ర నిర్వహించిందని 'ఫోకస్ ఆన్ ఇండియా' వ్యూహ ప్రణాళిక మున్నుడి పేర్కొన్నది. అంతర్జాతీయ న్యాయ నియమాలు, శాసనవిహిత అంతర్జాతీయ వ్యవస్థ తీవ్ర ఒత్తిడికి లోనవుతున్న ప్రాంతంలో భారత్ ఒక స్థిరీకృత శక్తిగా ఉన్నదని ఆ వ్యూహ పత్రం పేర్కొంది. జర్మనీకి భారత్ నిపుణ కార్మికశక్తిని విశేష స్థాయిలో సమకూర్చుతుందని కూడా 'ఫోకస్ ఆన్ ఇండియా' ప్రశంసించింది. భారత్ -జర్మనీ వ్యూహాత్మక భాగస్వామ్యంలో, 2022లో ఇరుదేశాలు ఆమోదించిన భారత్%-%జర్మనీ హరిత, సుస్థిరాభివృద్ధి భాగస్వామ్యం ఒక ప్రధాన అంతర్భాగంగా ఉన్నది. ఈ హరిత భాగస్వామ్యంలో భాగంగా భారత్‌లో ఇంధన పరివర్తనకు గాను జర్మనీకి చెందిన కెఎఫ్‌డబ్ల్యు బ్యాంక్ 100 కోట్ల యూరోల ఆర్థిక సహాయాన్ని అందించింది.




ఫోటోవోల్టాయిక్ సిస్టమ్స్, పవర్ లైన్స్, ఓపెన్ స్పేస్ ఫెసిలిటీస్‌ను అభివృద్ధిపరిచేందుకు ఈ నిధులను మదుపు చేశారు. ఈ హరిత భాగస్వామ్యాన్ని మరింత ముందుకు తీసుకువెళ్లే లక్ష్యంతో ఇటీవల గుజరాత్‌లోని గాంధీనగర్‌లో 'రి-ఇన్వెస్ట్' పునరుద్ధరణీయ ఇంధన మదుపుదారుల సమావేశం నొకదాన్ని నిర్వహించారు. జర్మనీతో సహా పలుదేశాల ఉన్నత స్థాయి రాజకీయ, పారిశ్రామిక ప్రతినిధులు ఆ సదస్సులో పాల్గొన్నారు. 'భారత్ ఒక అభివృద్ధి చెందుతున్న దేశమే అయినప్పటికీ తొమ్మిదేళ్ల క్రితం పారిస్ వాతావరణ సదస్సు నిర్దేశించిన వాతావరణ పరిరక్షణ లక్ష్యాల పరిపూర్తిలో ముందంజలో ఉందని' ప్రధానమంత్రి నరేంద్రమోదీ తన ప్రారంభోపన్యాసంలో అన్నారు. హరిత పరివర్తనను ఒక ప్రజా ఉద్యమంగా భారత్ పరిగణిస్తుందని అంటూ పిఎమ్ సూర్యఘర్ మఫ్త్ బిజలి యోజనతో భారత్‌లో ప్రతి గృహమూ ఒక విద్యుత్ ఉత్పత్తిదారుగా రూపొందనున్నదని నరేంద్ర మోదీ అన్నారు. 'ఇంధన పరివర్తన లక్ష్యాలను భారత్ సాధించగలిగితే అంతిమంగా సమస్త ప్రపంచమూ లబ్ధి పొందుతుందని జర్మన్ ప్రభుత్వ ఆర్థిక సహకార మంత్రి స్వెన్జ షుల్జె అన్నారు. 140 కోట్ల మందికి పైగా ఉన్న భారతీయులు తమ విద్యుత్ అవసరాలను పవన, సౌరశక్తి నుంచి సమకూర్చుకోగలిగినప్పుడే వాతావరణ మార్పు సంక్షోభం నిలిచిపోగలదని జర్మన్ మంత్రి అన్నారు. భారత్-జర్మనీ హరిత భాగస్వామ్యంలో భాగంగా వాతావరణ మార్పు సంబంధిత అంశాలపై రాష్ట్ర ప్రభుత్వాలు, స్థానిక పాలనా సంస్థలు, మరీ ముఖ్యంగా పౌర సమాజ సంస్థలతో ప్రభావశీల, పారదర్శక చర్చలు జరపవలసిన అవసరమున్నది. శిలాజ ఇంధనాల వినియోగం వల్ల వాతావరణ సంక్షోభం ఏర్పడుతున్న నేపథ్యంలో ఇంధన వినియోగంలో మౌలిక మార్పులు రావలసిన అవసరం ఎంతైనా ఉన్నది. ఆ మార్పులు కర్బన ఉద్గారాలు సాధ్యమైనంత తక్కువ స్థాయిలో ఉండేందుకు తప్పక దోహదం చేయాలి. ఇందుకు అనేక రంగాలలో ముఖ్యంగా ఇంధన ఉత్పత్తి, చలనశీలత, ఆహారోత్పత్తి, చిన్న పరిశ్రమలు, గృహ అవసరాలకు ఇంధన వినియోగం, మరీ ముఖ్యంగా జీవనశైలీ రీతుల్లోను మౌలిక మార్పులు సాధించవలసిన అవసరమున్నది. ఇంధన వ్యవస్థల పరివర్తనలో పౌరులు చొరవతో కీలకపాత్ర వహించడం చాలా ముఖ్యం. పునరుద్ధరణీయ ఇంధన ఉత్పత్తిలో ప్రపంచంలో చైనా ప్రథమ స్థానంలో ఉండగా జర్మనీ ద్వితీయ స్థానంలో ఉన్నది. భారత్ ఈ విషయంలో జర్మనీకి దరిదాపుల్లో ఉన్నది. అయితే జర్మన్ విద్యుత్ వినియోగదారులు ప్రొజ్యూమర్స్ (ఇంధన వినియోగదారులే ఇంధనాన్ని ఉత్పత్తి చేసుకునేవారుగా ఉండడం)గా పరిణమించడం అంతకంతకూ అధికమవుతోంది. అంతే కాదు సమష్టిగా ఇంధనాన్ని ఉత్పత్తి చేసుకునే కార్యకలాపాలలో భాగస్వాములు అవుతున్నారు. జర్మనీలో ఇప్పుడు 847 ఇంధన సహకార సంఘాలు ఉన్నాయి. వీటిలో 2,20,000 మంది పౌరులు భాగస్వాములుగా ఉన్నారు. ఈ ఇంధన సహకార సంఘాలలో 80 శాతానికి పైగా ఫోటో వొల్టాయిక్ వ్యవస్థలను నిర్వహిస్తున్నారు ఈ ఇంధన సహకార సంఘాలు 2020 సంవత్సరంలో 8.8 టెరావాట్ హరిత విద్యుత్‌ను ఉత్పత్తి చేశాయి.

# ముసుగులో ఇంకా ఏమేం చేశారో?

ఒఉమ్మడి రాష్ట్రంలో 1969లో శ్రీకాకుళ విప్లవోద్యమాన్ని అణచివేయడానికనే పేరు మీద అధికార పార్టీ రాజకీయ నాయకత్వం పోలీసులకు మితిమీరిన అధికారాలను కట్టబెట్టిందనీ, పోలీసులు ఆ తర్వాత కూడా ఆ అధికారాలను అదే పేరు మీద విచ్చలవిడిగా వాడుతున్నారనీ, రాష్ట్ర విభజన తర్వాత రెండు రాష్ట్రాల్లో కూడా అదే హక్కుల హననం రాజ్యాంగాతీతంగా, చట్టాతీతంగా, అప్రజాస్వామికంగా సాగిపోతున్నదనీ ఇంతకాలమూ విమర్శకులు అంటున్న మాటను ఇప్పుడు స్వయంగా తెలంగాణ పోలీసు శాఖ కూడా అంగీకరిస్తున్నట్టున్నది. తెలంగాణలో ప్రతిపక్ష, అధికారపక్ష రాజకీయ నాయకుల, అధికారుల, ప్రముఖుల, జర్నలిస్టుల ఫోన్ల మీద కొందరు పోలీసు అధికారులు అక్రమ నిఘా పెట్టి, వారి సంభాషణలను రికార్డ్ చేశారని నడుస్తున్న టెలిఫోన్ టాపింగ్ కేసులో రాష్ట్ర ప్రభుత్వ హెూమ్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి హైకోర్టు ముందు సమర్పించిన కౌంటర్ అఫిడవిట్ అక్షరాలా అదే మాట అంటున్నది. అలా అక్రమాలకు, చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడ్డారని ప్రభుత్వమే ప్రస్తుతం ఆరోపిస్తున్న ఆ పోలీసు అధికారులు విప్లవోద్యమాన్ని అణచివేయడానికి ఏర్పాటు చేసిన ప్రత్యేక విభాగానికి చెందినవారు. ఆగస్ట్ 19న దాఖలయిన ఆ కౌంటర్ అఫిడవిట్‌లో, "పదవీ విరమణ పొందిన తర్వాత పొడిగింపు మీద ఉద్యోగంలో, అధికారిక హెూదాలో కొనసాగిన ప్రభాకర్ రావు, చట్టబద్ధమైన నిఘా కోసం సంబంధిత అధికారులు ఇచ్చే అవసరమైన ముందస్తు అనుమతులు లేకుండానే, నిర్వహణా కారణాల వామపక్ష తీవ్రవాద చర్యల ముసుగులో తన నిఘా చర్యలు సాగించారు" అనీ, "తప్పుడు సమర్థనలు, అసత్య కథనాలు, మోసం ద్వారా అధికారుల అనుమతి సంపాదించారు" అనీ రాశారు. తమ వాళ్లే, తమ శాఖకు చెందిన అధికారులే నేరం చేశారని ఎవరైనా చెప్పడాన్ని న్యాయ పరిభాషలో ఒప్పుదల ప్రకటన అనీ, నేరాంగీకార ప్రకటన అనీ, అప్రూవర్ స్టేట్మెంట్ అనీ అంటారు. ఇప్పుడు తెలంగాణ ప్రభుత్వ హెూమ్ శాఖ కార్యదర్శి అప్రూవర్ స్టేట్‌మెంట్ తమ శాఖే గతంలో ఎలా పనిచేసిందో చెపుతున్నది. స్వయంగా హెూమ్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శే "ముసుగు" అనే మాట



వాడారంటే, అటువంటి ఒక ముసుగు ఉండిందనీ, ఆ ముసుగు కింద పోలీసు అధికారులు తప్పుడు పనులు చేసే అవకాశం కూడ ఉండిందనీ అర్థం. అలా తప్పుడు పనులు చేసిన అధికారులు తమ పనులకు "తప్పుడు సమర్థనలు చెప్పే, అసత్య కథనాలు వినిపించే, మోసం చేసే" అవకాశం ఉండిందని కూడా హెూమ్ శాఖ అత్యున్నతాధికారి న్యాయస్థానంలో ప్రమాణపూర్తిగా ఇప్పుడు అంగీకరిస్తున్నారు. ఇది ప్రస్తుతానికి తెలంగాణ పోలీసు శాఖలో కొందరు కీలక అధికారులు గత పాలకుల రాజకీయ, వ్యక్తిగత స్వార్థ ప్రయోజనాల కోసం, వారి ఆదేశాలకు అనుగుణంగానో, రాజును మించిన రాజభక్తితోనో రాష్ట్రంలో అనేక మంది పౌరుల ఫోన్ల మీద, ఎలక్ట్రానిక్ పరికరాల మీద నిఘా పెట్టి, గోప్యమైన సమాచారం సేకరించారనే కేసుకు సంబంధించినది మాత్రమే కావచ్చు. ఆ టెలిఫోన్ టాపింగ్ కేసు, అందులో జరిగిన రాజ్యాంగ వ్యతిరేక అక్రమాలకు సంబంధించి మొత్తంగా సమాజం చర్చించవలసిన కోణాలు, తెలుసుకోవలసిన నిజాలు ఎన్నో ఉన్నాయి గాని, వాటిని అలా ఉంచి ప్రస్తుతానికి ప్రభుత్వం వైపు నుంచే వెలువడిన ఈ నేరాంగీకార ప్రకటనను చర్చించడం అవసరం. సరిగ్గా తెలంగాణ పోలీసు ఉన్నతాధికారి ఒక అత్యున్నత న్యాయస్థానం ముందు ప్రమాణపూర్తిగా ఆ నేరాంగీకార ప్రకటన చేస్తున్న సమయానికే పొరుగు రాష్ట్రంలో మరిన్ని ఇటువంటి విషయాలే బైటపడ్డాయి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ వారసత్వాన్ని కొనసాగిస్తున్న విభజిత ఆంధ్రప్రదేశ్‌లో ఇద్దరు ముగ్గురు పోలీసు ఉన్నతాధికారులు తలచుకుంటే, ముఖ్యమంత్రి స్నేహితుడిని రక్షించడానికి అబద్ధపు కేసులు సృష్టించగలరని వార్తలు బైటపడ్డాయి. గత ముఖ్యమంత్రికి సన్నిహితుడైన ఒక వ్యాపారి వ్యక్తిగత కక్ష తీర్చడం కోసం రాష్ట్ర పోలీసు శాఖ ఎన్ని ఘోరాలకు, అక్రమాలకు పాల్పడగలదో ఆ వార్తలు తెలియజేశాయి. ఇటు తెలంగాణ ప్రభుత్వపు కౌంటర్ అఫిడవిట్ గాని, అటు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమే స్వయంగా బయటపెడుతున్న గత ప్రభుత్వ వ్యవహారాలు గాని ఒక విషయం స్పష్టం చేస్తున్నాయి. ఒకప్పటి ఉమ్మడి రాష్ట్రంలో శిక్షణ, అనుభవం పొందిన ప్రస్తుత రెండు రాష్ట్రాల పోలీసు శాఖలకు తమకు రాజ్యాంగబద్ధంగా, చట్టబద్ధంగా, న్యాయబద్ధంగా, జవాబుదారీగా విధి నిర్వహణ చేయవలసిన బాధ్యత ఉన్నదని తెలియదు. వారికి శిక్షణలో ఆ విషయాలు పాఠాలు చెప్పి ఉంటారు గాని, ఆ తర్వాత "నిర్వహణా కారణాలు", "వామపక్ష తీవ్రవాద చర్యలు" అనే సాకులో, కారణాలో, ముసుగో చూపెట్టి చట్టాన్ని అతిక్రమించడానికి, వ్యక్తుల, సమూహాల హక్కులను హరించడానికి, రాజ్యాంగం హామీ ఇచ్చిన ప్రాథమిక హక్కులను కాలరాయడానికి పాలకులు బారాఖూన్ మాఫ్ అనుమతులు ఇస్తూ వచ్చారు. వలస పాలనా కాలంలో తయారైన పోలీసు శాఖ ప్రజలను శత్రువులుగా భావించే అవగాహనను తన శిక్షణలో భాగం చేసుకుంది. వలస పాలకులు ప్రారంభించిన ఆ శిక్షణ 1947 తర్వాత ఎంతమాత్రమూ మారలేదు. అందువల్ల దేశంలో చాలా రాష్ట్రాల పోలీసు శాఖలు ఇలానే ఉండవచ్చు గాని, రెండు తెలుగు రాష్ట్రాల పోలీసు శాఖలు ఇలా ఉండడానికి ప్రత్యేకమైన చారిత్రక కారణాలున్నాయి. ఉమ్మడి రాష్ట్రం రోజుల నుంచీ స్వయంగా ప్రభుత్వాలే పోలీసులు రాజ్యాంగాన్ని అతిక్రమించినా, పౌరుల ప్రాథమిక హక్కులను ఉల్లంఘించినా చూసీ చూడనట్టు పోతూ వచ్చారు. సామాజిక ఆర్థిక సమస్యలకు తాము సాధించవలసిన పరిష్కారాలలో విఫలమవుతూ అంతకంతకూ ఎక్కువగా పోలీసుల మీద ఆధారపడుతూ వచ్చారు.

## ఘనంగా ధన్వంతరి దేవి జయంతి.



నేరేడుచర్ల ప్రజా స్వేచ్ఛ

నేరేడుచర్ల నాయి బ్రాహ్మణుల ఆధ్వర్యంలో ధన్వంతరి దేవి జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయి బ్రాహ్మణులు మాట్లాడుతూ... నాయి బ్రాహ్మణ కులదేవత ధన్వంతరి దేవి భారతదేశంలో మొట్టమొదటి ఆయుర్వేదిక దేవతగా వైద్య నారాయణ గా భారత దేశ ప్రజలు ఆయుర్వేదిక పేరుపొందిని నాయి బ్రాహ్మణుడు మొదటి సర్జన్ గా పేరు పొందినాడు అని వారు అన్నారు. ఆధునిక యుగంలో ప్రజల యొక్క ఆరోగ్యానికి మూల ఆయుర్వేదిక్ ని ప్రజలకు పరిచయం చేసి ఆధునిక యుగంలో ఇప్పుడున్న వైద్య విధానానికి ముందుటనే నాయి బ్రాహ్మణులు ఆయుర్వేదిక మూలపురుషులుగా భారతదేశానికి వైద్యాన్ని అందించారని వారు అన్నారు. ఈ కార్యక్రమానికి నాయి బ్రాహ్మణ పట్టణ అధ్యక్షుడిగా మెగరాల వాసు ప్రధాన కార్యదర్శిగా కాపర్తి శీను గౌరవ అధ్యక్షులు మెగరాల సత్యనారాయణ కోశాధికారి మేడిపల్లి నాగయ్య సమ్మెట వెంకన్న ,కార్తీక్ పేరూరి శివ నాగరాజు వెంకన్న, వీరబాబు,మెగరాల ఉదయ్ సుందర్ నాగయ్య వెంకన్న తిరుమలగిరి నాగయ్య , జంపాల వెంకన్న భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీడీవో పూజకు ఘన సన్మానం

-కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు బీమనపల్లి సైదులు



మునుగోడు అక్టోబర్ 29: ప్రజా స్వేచ్ఛ

మునుగోడు మండల అధికారి కే పూజకు ఘన సన్మానం. మునుగోడు మండలం నుండి బదిలీ అయి రంగారెడ్డి జిల్లా ఏపిడిగా బాధ్యతలు స్వీకరిస్తూ వెళ్తున్న సందర్భంగా మునుగోడు మండల ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి మాజీ ఎంపీటీసీ భీమనపల్లి సైదులు (కాంగ్రెస్ పార్టీ మునుగోడు మండల అధ్యక్షుడు) హాజరై నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఇన్చార్జ్ ఎంపీడీవో విజయభాస్కర్ లను శాలువాలతో సన్మానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల కార్యాలయంలోని పలు శాఖల అధికారులు,ఫీల్డ్ అసిస్టెంట్లు,అటెండర్లు, స్వీపర్లు తదితరులు పాల్గొని ఎంపీడీవో పూజకు ఘనంగా ఆత్మీయ సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు.

## ఖమ్మం అదనపు కలెక్టర్ గా పి. శ్రీనివాస్ రెడ్డి



ప్రజా స్వేచ్ఛ /ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం

ఖమ్మం జిల్లా కు అదనపు కలెక్టర్ గా పి.శ్రీనివాస్ రెడ్డిని నియమించారు. ముందుగా ఆయన స్థానంలో విధులు నిర్వహించినటువంటి అదనపు కలెక్టర్ డి మధుసూదన్ నాయక్ బదిలీపై వెళ్లారు. నూతనంగా వచ్చినటువంటి అదనపు కలెక్టర్ పి.శ్రీనివాస్ రెడ్డి కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సమక్షంలో (రెవెన్యూ)పి. శ్రీనివాసరెడ్డి మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. తొలుత కలెక్టర్ ను కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పూలమొక్కను అందించారు.

## ఘనంగా ధన్వంతరి దేవి జయంతి.

నేరేడుచర్ల ,ప్రజా స్వేచ్ఛ

నేరేడుచర్ల నాయి బ్రాహ్మణుల ఆధ్వర్యంలో ధన్వంతరి దేవి జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయి బ్రాహ్మణులు మాట్లాడుతూ... నాయి బ్రాహ్మణ కులదేవత ధన్వంతరి దేవి భారతదేశంలో మొట్టమొదటి ఆయుర్వేదిక దేవతగా వైద్య నారాయణ గా భారత దేశ ప్రజలు ఆయుర్వేదిక పేరుపొందిని నాయి బ్రాహ్మణుడు మొదటి సర్జన్ గా పేరు పొందినాడు అని వారు అన్నారు. ఆధునిక యుగంలో ప్రజల యొక్క ఆరోగ్యానికి మూల ఆయుర్వేదిక్ ని ప్రజలకు పరిచయం చేసి ఆధునిక యుగంలో ఇప్పుడున్న వైద్య విధానానికి ముందుటనే నాయి బ్రాహ్మణులు ఆయుర్వేదిక మూలపురుషులుగా భారతదేశానికి వైద్యాన్ని అందించారని వారు అన్నారు. ఈ కార్యక్రమానికి నాయి బ్రాహ్మణ పట్టణ అధ్యక్షుడిగా మెగరాల వాసు ప్రధాన కార్యదర్శిగా కాపర్తి శీను గౌరవ అధ్యక్షులు మెగరాల సత్యనారాయణ కోశాధికారి మేడిపల్లి నాగయ్య సమ్మెట వెంకన్న ,కార్తీక్ పేరూరి శివ నాగరాజు వెంకన్న, వీరబాబు,మెగరాల ఉదయ్ సుందర్ నాగయ్య వెంకన్న తిరుమలగిరి నాగయ్య , జంపాల వెంకన్న భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉన్నత న్యాయస్థానం సమావేశంలో పాల్గొన్న పొన్నం అశోక్ కుమార్ గౌడ్







ప్రజా స్వేచ్ఛ

2024 అక్టోబర్ 29న, తెలంగాణ ఉన్నత న్యాయస్థానంలో పోన్నమ్ అశోక్ గౌడ్ గారు, TPCC న్యాయ కక్షకు అధ్యక్షత వహిస్తూ, ఒక ముఖ్యమైన సమావేశం జరిగింది.తరిగొప్పుల అమరేందర్ ప్రజాపతి ,తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి ,మోమిన్ రోషన్ జమీర్, ఉమా శంకర్, తిరుపతి వర్మ, నరేంద్ర, బిక్షపతి గౌడ్,

తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

కొండల్ రెడ్డి, జీవన్ రెడ్డి, భూపాల్, కమలాకర్, అఫ్జల్‌ద్దీన్ దకాని, కిషన్ రాజ్ చౌహాన్, పి. అభిలాష్, ముసబ్ రహీమ్ హష్మీ, జాకీర్ తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. రాష్ట్రంలో నిలువలేని కౌన్సిల్స్ మరియు ఇతర న్యాయ అధికారుల నియామకాల విషయంలో ఆలస్యం గురించి చర్చ జరిగింది. సమర్థవంతమైన న్యాయ ప్రాతినిధ్యం మరియు సజావుగా నిర్వహణకు సమయానికి నియామకాలు కీలకమైనవని పలు సభ్యులు అభిప్రాయపడ్డారు.

## మధ్యతరగతి ప్రజలు ఇక సేఫ్..

# విద్యుత్ ఛార్జీల పెంపు లేదు..?

ప్రజా స్వేచ్ఛ

తెలంగాణ రాష్ట్రంలో దీపావళి పండుగకు ముందే తెలంగాణ ప్రభుత్వం సామాన్య ప్రజలకు శుభవార్త చెప్పింది.విద్యుత్ చార్జీల పెంపు త్వరలో జరగబోతుందని ప్రతిఒక్కరు ఆందోళనతో ఉన్నవేళ పండుగకు గుడ్ న్యూస్ చెప్పింది.ఏ కేటగిరీలోని విద్యుత్ చార్జీల పెంపు లేదని ఈఆర్సి చైర్మన్ శ్రీ రంగారావు వెల్లడించారు. సామాన్యులకు కాస్త ఊరటనిచ్చే నిర్ణయం తీసుకున్నట్టు సమాచారం. అయితే కొన్ని అంశాలలో తీసుకున్న నిర్ణయంతో కొన్ని వర్గాలపై కాస్త భారం పడనుంది.

### వినియోగదారులకు భారీ ఉరట

డిస్కంల ప్రతిపాదనలను సోమవారం ఇఆర్ సి తిరస్కరించడంతో వినియోగదారులకు భారీ ఉరట లభించింది.మొత్తం ఎనిమిది వందల యూనిట్లు దాటితే ఫిక్స్డ్ చార్జీలు ?10 నుంచి 50 రూపాయలకు పెంచాలని డిస్కమ్ ల ప్రతిపాదనలను కమిషన్ ఆమోదించలేదు. ఈరోజు ఈఆర్సీ చైర్మన్ శ్రీరంగా రావు మీడియాతో మాట్లాడుతూ మొత్తం ఎనిమిది పిటిషన్ల పైన కమిషన్ తన అభిప్రాయాలను వెల్లడించిందని పేర్కొన్నారు. విద్యుత్ చార్జీలు ఏ కేటగిరీలోనూ పెంచడం లేదన్న ఈఆర్సీ చైర్మన్ అన్ని పిటిషన్ల పైన ఎటువంటి లాప్స్ లేకుండా నిర్ణయం వెల్లడించాలని నిర్ణయించిందని తెలిపారు.మొత్తం అన్ని పిటిషన్లపై 40 రోజుల తక్కువ సమయంలోనే నిర్ణయం వెల్లడి చేస్తున్నామని పేర్కొన్న ఆయన విద్యుత్ చార్జీలు



తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

ఏ కేటగిరీలోనూ పెంచడం లేదని తెలిపారు. విద్యుత్ సంస్థల ఆర్థిక స్థితిగతులు, వినియోగదారులు,ప్రభుత్వ సబ్సిడీ దృష్టిలో పెట్టుకొని కమిషన్ నిర్ణయం తీసుకుంటుందని ఆయన వెల్లడించారు. స్థిరచార్జీలు ?10 గా ఉంటుందని వెల్లడి విద్యుత్ చార్జీలు పెంపు లేదని పేర్కొని స్థిరచార్జీలు ?10 గా ఉంటుందని ఆయన వెల్లడించారు.ఇక పౌల్ట్రీ ఫార్మ్, గోట్ ఫాం లపై విద్యుత్ చార్జీల పెంపు 100 రూపాయలు పెంచాలన్న ప్రతిపాదనను కమిషన్ ఆమోదించలేదని తెలిపారు.హెచ్ టి కేటగిరీలో ప్రతిపాదనలు తిరస్కరించబడ్డాయని ఆయన పేర్కొన్నారు.గతంలో మాదిరిగానే 132 కే వి, 133 కెవి, 11 కెవి లలో చార్జీలు ఉంటాయని వెల్లడించారు. నాన్ పీక్ అవర్ లో రూపాయి నుంచి రూపాయి 50 పైసలు పెంచనున్నట్టు వెల్లడి టైం ఆఫ్ డే లో పీక్ అవర్ లో ఎటువంటి మార్పు లేదని,రాత్రి పది గంటల నుంచి ఉదయం 6 గంటల వరకు నాన్ పీక్ అవర్ లో రూపాయి నుంచి రూపాయి 50 పైసలు పెంచనున్నట్టు శ్రీ రంగారావు వెల్లడించారు.గృహ వినియోగదారులకు మినిమం చార్జీలు తొలగించామని,గ్రిడ్జ సపోర్ట్ చార్జీలు కమిషన్ ఆమోదించిందని పేర్కొన్నారు శ్రీ రంగారావు. లిఫ్ట్ ఇరిగేషన్ కోసం 250 ఫిక్స్డ్ చార్జీల పెంపు ఇక బస్సు, రైల్వే కి సంబంధించిన వాటిని కూడా పెంచలేదని,లిఫ్ట్ ఇరిగేషన్ కోసం 250 ఫిక్స్డ్ చార్జీలను పెంపు ప్రతిపాదనకు ఆమోదం తెలిపినట్టు పేర్కొన్నారు.చేనేత హెచ్పీ టెన్ నుంచి హెచ్ పి 20 కి పెంచనున్నట్టు,డొమెస్టిక్ కేటగిరి 1 హార్టికల్చర్ వంటి వాటిని 15 %ష్ట్రజూ% నుండి 20 హెచ్ పి కి పెంచనున్నామని తెలిపారు. ఇక ఈ చార్జీలు సవరింపుతో వినియోగదారుల పై ఐదు నెలల కాలానికి 30 కోట్ల భారం పడుతుందని పేర్కొన్నారు.

## రైతులకు రైతు భరోసా, ఉద్యోగులకు పెండింగ్ డీఏలను వెంటనే ప్రకటించాలి

- టీజేఎస్

మునుగోడు అక్టోబర్ 29: ప్రజా స్వేచ్ఛ

తెలంగాణ ఏర్పడిన తరువాత తెలంగాణతో ముడిపడి ఉన్న వ్యక్తులు ఎవరు అని వెతికితే ప్రొఫెసర్ కోదండరాం ప్రముఖంగా కనిపిస్తారు. తెలంగాణ ఏర్పడినప్పటి నుండి ప్రజల పక్షాన ఉండి ప్రతిపక్ష నేతగా ప్రజల ఆకాంక్షలు నెరవేర్చుటకు ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చిన నాయకుడు తెలంగాణ జన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాం మాత్రమే, 2021 మే నెలలో కృష్ణ జలాల పరిరక్షణ పేరుతో పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయుటకు ఆనాటి టిఆర్ఎస్ ప్రభుత్వం పై ఒత్తిడి తేచుటకు నల్గొండ జిల్లా కేంద్రం ఉదయ సముద్రం నుండి బ్రాహ్మణ వెల్లంల మునుగోడు అక్కంపల్లి శ్రీశైలం స్వర్గం వరకు 9 రోజులు యాత్ర చేయడం జరిగింది. ఆనాడే టిఆర్ఎస్ ప్రభుత్వాన్ని ప్రాజెక్టులు పూర్తి చేయకపోతే ఓడిస్తాం అని చెప్పాము ఓడించాము. తెలంగాణ అభివృద్ధి కోసం అన్ని వర్గాల సమూహాలు, ఉద్యమకారులతో కలిసి ఎప్పటిలాగానే పని చేస్తాము. తెలంగాణ జన సమితిని బలోపేతము చేయుటకు




ఉద్యమకారులు ప్రజాస్వామ్య వాదులు వివిధ వర్గాల ప్రజలు తెలంగాణ జన సమితిలో చేరాలని జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పన్నాల గోపాల్ రెడ్డి, గుండెబోయిన నాగేశ్వరరావు యాదవ్ కోరినారు. స్థానిక సంస్థల ఎన్నికలలో టీజేఎస్ పాల్గొంటుందని అన్నారు. మంగళవారం మునుగోడు నియోజకవర్గం కార్యకర్తల సమావేశం, సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభించి మాట్లాడినారు. రైతులకు రైతు భరోసా, ఉద్యోగులకు పెండింగ్ పడిన కరువు భత్యమును (5 DA లను) వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మాల్గ యాదయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కట్ల జగన్నాథం, పప్పుల సుదర్శన్, పి.రాములు తదితరులు పాల్గొన్నారు.

# సర్వేలో సమస్తం కులగణనకు రాష్ట్ర సర్కారు రెడీ..??

ప్రజా స్వేచ్ఛ

కులం,ఉప కులం మొదలుకొని ఆస్తిపాస్తులు,అప్పుల దాకా 54 ప్రశ్నలతో కృశ్చనీర్ కుటుంబ సభ్యులతోపాటు పశుసంపద సమాచారం సేకరణ పేరు,వయసు,చదువు, ఉద్యోగం లాంటి వివరాలు అందులోనే ఫ్యామిలీ ఇన్కం,భూమి,ఇల్లు, బైకులు,కార్ల లాంటి డేటా కూడా వచ్చే నెల 6 నుంచి సర్వే మొదలు.. 15- నుంచి 20 రోజుల్లో పూర్తి! కులగణన ఫారంపై కుటుంబ యజమాని సంతకం తప్పనిసరి

హైదరాబాద్ : కులగణనకు రాష్ట్ర ప్రభుత్వం రెడీ అయింది. వచ్చే నెల 6 నుంచి దీన్ని ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేస్తున్నది. 15 నుంచి 20 రోజుల్లో మొత్తం ప్రక్రియను పూర్తి చేయనుంది.'సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ,కుల సర్వే' పేరుతో చేపట్టే కులగణన కోసం మొత్తం 54 ప్రశ్నలతో కృశ్చనీర్ను ప్రభుత్వం రూపొందించింది. దీని సాయంతోనే ఇంటింటికి వెళ్లి వివరాలను సిబ్బంది సేకరించనున్నారు. రాష్ట్రంలోని ప్రతి ఇంట్లో కుటుంబసభ్యుల వ్యక్తిగత వివరాలతో పాటు వారి కులం, ఉప కులం,చదువు, చేస్తున్న ఉద్యోగం,వస్తున్న ఆదాయం,చేసిన అప్పులు, ఉంటున్న ఇల్లు, పొలం, బైకో, కారో ఉంటే ఆ వివరాలు.. ఇట్ల ప్రతి ఫ్యామిలీకి సంబంధించిన సమగ్ర సమాచారం సేకరిస్తారు. కుటుంబ రాజకీయ ప్రస్తానం గురించీ ఆరా తీయనున్నారు. కుటుంబంలో ఎవరైనా ప్రజాప్రతినిధిగా పనిచేశారా? ఎంత కాలం చేశారు ? నామినేటేడ్ పదవులు ఏమైనా పొందారా? లాంటి వివరాలు కూడా తెలుసుకోనున్నారు. ఈ మేరకు ప్లానింగ్ డిపార్ట్మెంట్ కృశ్చనీర్ రెడీ చేసింది.

సర్వేలో ఎక్కడ ఇబ్బంది రాకుండా ఎన్యుమరేటర్లపైన సూపర్వైజర్లను నియమించారు. ఈ క్రమంలో ఇప్పటికే జిల్లాల నుంచి వచ్చిన సూపర్వైజర్లకు మాస్టర్ ట్రైనింగ్ పూర్తిచేశారు. సోమవారం అన్ని జిల్లాల కలెక్టర్లతో ఎంసీహెచ్ఆర్డీ సెంటర్ నుంచి సీఎస్ శాంతి కుమారి వీడియో కాన్ఫరెన్స్నిర్వహించి, కులగణనపై దిశానిర్దేశం చేశారు.

### ప్రత్యేక కోడ్

సర్వేలో ఇంటి నంబర్లకు ప్రత్యేక కోడ్ కేటాయించి,పూర్తి సమాచారాన్ని నమోదు చేసేలా ఫారంను రెడీ చేశారు. మొదటి పేజీలో జిల్లా,మండలం, గ్రామ పంచాయతీ/మున్సిపాలిటీ పేరు, ఆవాసం పేరు ఉంటుంది. వార్డు నెంబర్,ఇంటి నంబర్, వీధి పేరు ఉంటాయి. ఆ తర్వాత పార్ట్1లో కుటుంబ సభ్యుల సంఖ్య సేకరిస్తారు. యజమాని, కుటుంబ సభ్యులు,యజమానితో వారికి



తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి ఒక ప్రకటనలో తెలియజేశారు.

సంబంధం,జెండర్,మతం, కులం/సామాజిక వర్గం, ఉప కులం,కులానికి సంబంధించిన ఇతర పేర్లు, వయసు, మాతృభాష, ఆధార్ నంబర్ సేకరిస్తారు.

కంటిన్యూషన్లో ఓటర్ ఐడీ కార్డు, దివ్యాంగులైతే అందుకు సంబంధించిన పూర్తివివరాలు, మ్యారీడ్,అన్ మ్యారిడ్, వివాహకాలం నాటికి వయసు, ఆరేండ్ల వయసులోపు వారు స్కూల్లో చేరారా? లేదా? ఏ స్కూల్,విద్యార్థతలు, 6-16 ఏండ్ల మధ్య బడి మానే స్తే ఆ సమయానికి చదివిన తరగతి, బడి మానేయటానికి కారణాలు,17-40 ఏండ్లలోపు ఎవరైనా విద్యను కొనసాగించకపోవడానికి గల కారణాలు,నిరాక్షరాస్యులైతే ఆ కారణాలనూ అడిగి తీసుకుంటారు.

### కులమేంటి? వృత్తి ఏంటి?

సర్వేలో కుటుంబాల సామాజిక, ఆర్థిక పరిస్థితిపై ప్రధానంగా ఫోకస్ చేయనున్నారు. కులం, ఉప కులం వివరాలు,ఎస్సీ, ఎస్టీ, బీసీ,ఈబీసీ వర్గాలకు చెందినవారైతే కుల ధ్రువీకరణ పత్రం పొందారా? లేదా? సంచార తెగకు చెందినవారా? పాక్షిక సంచార తెగకు చెందిన వారా? రిజర్వేషన్ పొందుతున్నారా? ఆయా కుటుంబాలకు రిజర్వేషన్ల వల్ల వచ్చిన విద్య, ఉద్యోగ ప్రయోజనాలేంటి? ఒకవేళ రాజకీయ నేపథ్యం ఉంటే ఆ వివరాలు రికార్డు చేస్తారు. దీంతో పాటు కుటుంబ సభ్యుల ఉద్యోగ,ఉపాధి వివరాలు, సంప్రదాయ కులవృత్తులు

ఆదాయ వివరాలు అడిగి తెలుసుకుంటారు. కూలి/ కులవృత్తి/ ఉద్యోగం/వ్యవసాయం/ వ్యాపారంలో ఏది చేస్తున్నారు.. వాటి ద్వారా వచ్చే ఆదాయం ఎంత? ఒకవేళ కులవృత్తిని కొనసాగిస్తుంటే వచ్చే ఆదాయం ఎలా ఉంది? ఏమైనా వ్యాధులబారినపడ్డారా? అనే ప్రశ్నలకు సమాధానం రాబడుతారు. వార్షికాదాయం, ఒకవేళ ఆదాయపు పన్ను కడ్తే ఆ వివరాలు,బ్యాంకు ఖాతా ఉందా? లేదా? లాంటి వివరాలనూ నమోదు చేస్తారు.

### ఎంత భూమి ఉంది ? ఎట్లొచ్చింది ?

ఇక పార్ట్ 2లో కుటుంబానికి ఎన్ని ఎకరాల భూమి ఉంది? ఎలా వచ్చిందనే వివరాలు నమోదు చేయనున్నారు. దీని ప్రకారం కుటుంబంలో ఎవరెవరి పేర ఎంత భూమి ఉంది? అందులో తరి,మెట్ట ఎంత అనే వివరాలు నమోదుచేస్తారు. ధరణి పాస్బుక్ ఉందా? ఉంటే పాస్బుక్ నంబర్, భూమిరకం వివరాలు,తర్వాత ఆ భూమి వారసత్వమా? సొంతంగా కొన్న దా? బహుమతిగా వచ్చిందా? అసైన్డ్ భూమా? అట వీ హక్కుల ద్వారా పొందినదా? అనే వివరాలు, అలాగే భూమికి ప్రధాన నీటి వనరు,ఎన్ని పంటలు పండుతాయి, రుణాలు తీసుకున్నారా? ఏ అవసరం నిమిత్తం తీసుకున్నారు? ఎక్కడి నుంచి తీసుకున్నారు? వ్యవసాయ అనుబంధంగా ఏదైనా పనిచేస్తున్నారా? అనేవన్నీ నమోదు చేస్తారు. కుటుంబానికి చెందిన పశు సంపద వివరాలను కూడా సేకరిస్తారు. ఆవులు, బర్రెలు, గొర్రెలు, మేకలు, కోళ్లు, బాతులు,పందులు ఇతరత్రా పెంపుడు జంతువుల లెక్కలు కూడా తీసుకుంటారు. వాటినుంచి వచ్చే ఆదాయం, ప్రభుత్వం సహకారంపై ఆరా తీస్తారు. కుటుంబ ఆస్తులకు సం బంధించి ఇంట్లో అందరి స్థిర, చరాస్తుల మొత్తం వివరా లు, వాహనాలు,ప్రభుత్వం నుంచి పొందిన ప్రయోజనాలు, ఇంటిరకం, మరుగుదొడ్డి, వంట కోసం ఉపయోగించే ఇంధనం, తాగునీటి విద్యుత్ సదుపాయం వంటి వివరాలను సమగ్రంగా సేకరిస్తారు.

### ఒకరోజు ముందే చెప్పి వస్తరు

రాష్ట్రవ్యాప్తంగా కోటికిపైగా కుటుంబాలు ఉండగా.. వివరాల సేకరణకు మొత్తం 80 వేల సిబ్బందిని ఎన్యుమరేటర్లుగా నియమించారు. ఒక్కో ఎన్యుమరేటర్ రోజూ కనీసం 15 ఇండ్ల నుంచి వివరాలు సేకరిస్తారు. ఏరోజు ఏయే ఇండ్లలో సర్వే నిర్వహిస్తారనే విషయాన్ని ఒకరోజు ముందే తెలియజేస్తారు. ఒకసారి కులగణన ఫారం నింపిన తర్వాత కుటుంబ యాజమాని పేరు, సంతకం తీసుకుంటారు. దాని కిందే ఎన్యుమరేటర్ పేరు, సంతకం,సూపర్వైజర్ పేరు, సంతకం (తేదీతో పాటు) చేయాలని నిబంధన విధించారు.

# వీఐపీ హ్యూమన్ రైట్స్ అసోసియేషన్ ఇండియా ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని ఉచిత మెగా హెల్త్ క్యాంప్

హైదరాబాద్ అక్టోబర్ 29,ప్రజా స్వేచ్ఛ

వీఐపీ హ్యూమన్ రైట్స్ అసోసియేషన్ ఇండియా, మల్లా రెడ్డి గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ హాస్పిటల్, సూరారంతో కలిసి హైదరాబాద్‌లోని అన్సారీ రోడ్, బహదూర్‌పురలో ఉచిత మెగా హెల్త్ క్యాంపును నిర్వహించింది. వెనుకబడిన మరియు అట్టడుగు వర్గాలకు చెందినవారు. ప్రజలలో ఆరోగ్య అవగాహన కల్పించడం, అవసరమైన వారికి ఉచిత ఆరోగ్య పరీక్షలు మరియు చికిత్స అందించడం, మొహమ్మద్ ముబీన్ ఎ ఐ ఎం ఐ ఎం బహదూర్‌పురా ఎమ్మెల్యే జహంగీర్ (మున్నా) విఫరా వ్యవస్థాపకుడు మరియు




డైరెక్టర్ మద్దతుతో వ్యాధులను ముందస్తుగా గుర్తించడం మరియు చికిత్స చేయడం .మల్లా రెడ్డి గ్రూప్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ హాస్పిటల్ నుండి అనుభవజ్ఞులైన వైద్యులు మరియు వైద్య సిబ్బంది బృందం వారి సేవలను స్వచ్ఛందంగా అందించింది, లబ్ధిదారులకు నిపుణుల సంప్రదింపులు మరియు మార్గదర్శకాలను అందిస్తోంది. హైదరాబాద్ వీఐపీ హ్యూమన్ రైట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు మహ్మద్ ఫయాజ్, పీఆర్వో సయ్యద్ ఇంతియాజ్‌తో పాటు సయ్యద్ హాజీ సోషల్ కల్చరల్ సెల్ అధ్యక్షుడు వైద్య శిబిరానికి ఏర్పాట్లు చేశారు.

# కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

కూకట్ పల్లి అక్టోబర్ 29,ప్రజా స్వేచ్ఛ

కూకట్ పల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఫతేనగర్ డివిజన్ ముఖ్య నాయకులు కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ ముఖ్య నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డివిజన్ పరిధిలోని పరిస్థితులను ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చడం మానేసి ప్రతిపక్షాలపై కక్షపూరితంగా వ్యవహరిస్తుండటం సిగ్గుచేటన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గాలికి వదిలేశారని, నిధులు లేక పురపాలికలు దిక్కులు చూస్తున్నాయని నిత్యం ప్రజలు సమస్యలతో కొట్టుమిట్టాడాల్సిన పరిస్థితులు నెలకొన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. గత పదేళ్ల కాలంలో బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలే నేటికి కొనసాగుతున్నాయని వాటినే నేటి ప్రభుత్వ పెద్దలు ప్రారంభిస్తున్నారని తెలిపారు. పదినెలల



కాలంలో కొత్తగా పనులు మొదలు పెట్టకపోవడంతో హైదరాబాద్ నగరంలోని ప్రజలు సమస్యలతో కొట్టు మిట్టాడాల్సిన పరిస్థితి నెలకొనడం దురదృష్టకరమన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గంలోని అన్ని డివిజన్లలో గత ప్రభుత్వ హయాంలో ప్రారంభించిన పనులు నిధుల లేమితో నత్తనడకన నడుస్తున్నాయన్నారు. ప్రజల సమస్యలపై నాయకులు కార్యకర్తలు దృష్టిపెట్టి అందుబాటులో ఉండాలని సూచించారు. సమస్యలను పరిష్కరించడం మానేసి పన్నులు పెంచడంపై ప్రభుత్వం దృష్టి పెట్టిందన్నారు. వీధి దీపాల సమస్యలు మొదలు కొని రోడ్లు, డ్రైనేజ్ , తాగు నీరు, ఆఖరికి వీధి కుక్కల సమస్యల వరకు అన్నీ పరిష్కారానికి నోచుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేసారు. రాబోయే రోజుల్లో ప్రభుత్వం మరింత కక్షపూరితంగా వ్యవహరించడంతో పాటు అక్రమంగా కేసులు కూడా నమోదు చేసి బీ ఆర్ ఎస్ పార్టీనీ మరింత ఇబ్బందులకు గురిచేయ వచ్చని వాటిని ఎదుర్కొనేందుకు అందరూ సిద్ధంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో సాగర్ రాంరెడ్డి ., భాగ్య , డేవిడ్ సురేందర్ ,శిల్ప , కృష్ణ కుమారి , బేగం , రహీమ , బలమని , జ్యోతి గౌడ్ పాల్గొన్నారు.

# బౌరంపేటలో భూగర్భ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే కెపి.వివేకానంద్





కుత్బుల్లాపూర్ అక్టోబర్ 29,ప్రజా స్వేచ్ఛ

దుండిగల్ మున్సిపాలిటీ పరిధి 20వ వార్డులోని జెఎన్ఎన్ యుఆర్ఎం లక్ష్మీ నగర్ కాలనీలో కౌన్సిలర్ మురళి యాదవ్ ఆధ్వర్యంలో సుమారు 80 లక్షల రూపాయలతో చేపట్టనున్న భూగర్భ డ్రైనేజీ పనులకు ఎమ్మెల్యే కెపి.వివేకానంద్, మున్సిపల్ చైర్ పర్సన్ శంబీపూర్ కృష్ణవేణి క్రిష్ణ తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ వేగంగా అభివృద్ధి చెందుతున్న హైదరాబాద్ శివారు ప్రాంతాలలో కొత్త కొత్త కాలనీలు ఏర్పాటు అవుతున్నాయని, జనాభా అభివృద్ధికి అనుగుణంగా ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి పనులు చేపడుతున్నామని రానున్న రోజుల్లో అబ్లాపూర్ నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు శంబిపూర్ కృష్ణ, నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, బెంబడి బుచ్చిరెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, శ్యామ్, బాబీ, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# గురు సాంగత్యంతోనే మంచి ప్రవర్తన, సరైన నడవడిక సమకూరుతాయి

-ఎమ్మెల్యే కెపి.వివేకానంద్




కుత్బుల్లాపూర్ అక్టోబర్ 29,ప్రజా స్వేచ్ఛ

కొంపల్లి మున్సిపాలిటీ ఎన్సీఎల్ నార్త్ కాలనీలో రాచర్ల రవిచంద్ర శర్మ ఆధ్వర్యంలో నిర్వహించిన జగద్గురు "శ్రీశ్రీశ్రీ భారతీ తీర్థ మహాస్వామి వారి గురుపాదుక పూజ" కార్యక్రమానికి ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై గురుపాదుక పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ మంచి గురువు సాంగత్యంతో సరైన నడవడిక, మంచి ప్రవర్తన అలవరుతుందన్నారు. జగద్గురు శ్రీశ్రీశ్రీ భారతీ తీర్థ మహాస్వామి పాదుకల పూజా కార్యక్రమంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కొంపల్లి మున్సిపల్ చైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్, మాజీ ఎంపీపీ సన్న కవితా శ్రీశైలం యాదవ్, బిఆర్ఎస్ కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల కమిటీలో అఖిలపక్ష నాయకులను సభ్యులుగా నియమించాలి

బిజెపి మండల అధ్యక్షుడు దీటి సందీప్

మోత్కూరు అక్టోబర్ 29 ప్రజా స్వేచ్ఛ



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదలకు ఇండ్లు ఇవ్వాలని ఏర్పాటు చేస్తున్న ఇందిరమ్మ కమిటీలో అఖిలపక్ష నాయకులకు కమిటీ సభ్యులుగా నియమించాలని బిజెపి మండల అధ్యక్షులు దీటి సందీప్ అన్నారు. ఈ సందర్భంగా పత్రికా విలేకరులతో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో ప్రతి ఒక్కరికి ఇల్లు ఉండాలని సంకల్పంతో ఏర్పాటు చేసిన ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కింద మూడు లక్షలు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిందని ఇది మరిచి తెలంగాణ ప్రభుత్వం తమ పార్టీకి సంబంధించిన నాయకులను ఆ కమిటీలలో సభ్యులుగా చేర్చడం ఏకపక్ష నిర్ణయమని ఇలాంటి నిర్ణయాల వల్ల సామాన్యులకు న్యాయం జరగదని అఖిలపక్ష నాయకులు ఉన్నట్లయితే ప్రతి ఒక్కరికి నిజమైన లబ్ధిదారులకు ఇల్లు అందుతుందని అన్నారు. ప్రభుత్వం ఆలోచించి కమిటీలలో కచ్చితంగా అఖిలపక్ష నాయకులను సభ్యులుగా చేర్చాలని డిమాండ్ చేశారు.

బిజినెస్

# మూడింతలైన ఎయిర్‌టెల్ లాభం

భారతీ ఎయిర్‌టెల్ లాభాలు వాయువేగంతో దూసుకుపోయాయి. సెప్టెంబర్‌తో ముగిసిన మూడు నెలల కాలానికిగాను రూ. 3,593 కోట్ల కన్సాలిడేటెడ్ నికర లాభాన్ని గడించింది. క్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో ఆర్జించిన రూ.1,341 కోట్ల లాభంతో పోలిస్తే మూడు రెట్లు పెరిగింది. సమీక్షకాలంలో కంపెనీ ఆదాయం ఏడాది ప్రాతిపదికన 12 శాతం ఎగబాకి రూ.41,473 కోట్లకు చేరుకున్నది.మరోవైపు, కంపెనీ యాజమాన్యంలో భారీ మార్పులు చోటుచేసుకున్నాయి. గడిచిన 12 ఏండ్లుగా కంపెనీ ఎండీ, సీఈవోగా విధులు నిర్వహిస్తున్న గోపాల్ విఠల్‌కు ప్రమోషన్ లభించింది. జనవరి 1, 2026 నుంచి ఆయన ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్‌గా వ్యవహరించనున్నారు. అలాగే ప్రస్తుతం సీవోవోగా విధులు నిర్వహిస్తున్న శశ్వాత్ శర్మను కంపెనీ ఎండీ, సీఈవోగా నియమిస్తూ ఆదేశాలు జారీ చేసింది.

## మారుతి సుజుకి అంచనాలు మిస్.. ఆరు శాతం స్టాక్ పతనం

దేశంలోనే అతిపెద్ద కార్ల తయారీ సంస్థ మారుతి సుజుకి ప్రస్తుత ఆర్థిక సంవత్సరం సెప్టెంబర్ త్రైమాసికం ఆర్థిక ఫలితాలు ఇన్వెస్టర్లు, మార్కెట్ వర్గాల అంచనాలను మిస్ అయింది. ఫలితంగా మంగళవారం మారుతి సుజుకి షేర్ 6.42 శాతం నష్టంతో ఇంట్రాడే ట్రేడింగ్ లో రూ.10,744.10 అతి కనిష్ట స్థాయి నమోదు చేసుకుంది. 2023-24తో పోలిస్తే ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ద్వితీయ త్రైమాసికం ఆర్థిక ఫలితాల్లో 17.4 శాతం తగ్గాయి. గతేడాదితో పోలిస్తే మారుతి సుజుకి స్టాండలోన్ నికర లాభాలు రూ.3,716.5 కోట్ల నుండి రూ.3,069.2 కోట్లకు పడిపోయాయి.మారుతి సుజుకి ఆపరేషన్స్ ద్వారా సంపాదించిన ఆదాయం 2023-24 ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే, ప్రస్తుత ఆర్థిక సంవత్సరం స్వల్పంగా 0.4 శాతం పుంజుకుని రూ.37,062.1 కోట్ల నుంచి రూ.37,202.8 కోట్లకు చేరింది. ఆపరేటింగ్ లాభాలు 7.7 శాతం తగ్గి రూ.4,784.20 కోట్లు (2023-24) నుంచి రూ.4,416.6 కోట్లకు పడిపోయాయి. గత మూడు నెలల్లో వాహనాల విక్రయాలు 3.9 శాతం తగ్గితే, ఎగుమతులు 12.1 శాతం పెరిగాయి. జూలై- సెప్టెంబర్ మధ్య కాలంలో 5,41,550 కార్లు విక్రయించింది మారుతి సుజుకి. వాటిలో దేశీయ మార్కెట్లో 4,63,834 యూనిట్లు విక్రయిస్తే, 77,716 యూనిట్ల కార్లు ఎగుమతి చేసింది.

## అదానీ ఎంటర్‌ప్రైజెస్ లాభాలు 664 శాతం వృద్ధి




ప్రస్తుత ఆర్థిక సంవత్సరం సెప్టెంబర్‌తో ముగిసిన ద్వితీయ త్రైమాసికం (క్యూ2)లో అదానీ ఎంటర్‌ప్రైజెస్ నికర లాభాలు 664 శాతం పెరిగి రూ.1,742 కోట్లకు ఎగిశాయి. గతేడాది ఇదే త్రైమాసికంలో రూ.228 కోట్ల లాభాలు ప్రకటించింది. అదే సమయంలో రూ.19,546 కోట్లుగా ఉన్న రెవెన్యూ.. గడిచిన క్యూ2లో 16 శాతం పెరిగి రూ.22,608 కోట్లకు చేరింది. మంగళవారం జరిగిన కంపెనీ బోర్డు మీటింగ్‌లో రూ.2,000 కోట్ల నిధుల సమీకరణ కోసం గాను నాన్ కన్వర్టేబుల్ డిబెంచర్లు (ఎన్‌సిడి)లు జారీ చేయాలని నిర్ణయించింది.

## ఓలా ఎస్1పై 25 వేల రాయితీ



దేశంలో అతిపెద్ద ఈవీ తయారీ సంస్థ ఓలా ఎలక్ట్రిక్.. కొనుగోలుదారులకు దీపావళి ధమాకాను అందించింది. తన బాస్ ఆఫర్లలో భాగంగా ఎస్1 స్కూటర్‌పై రూ.25 వేల వరకు డిస్కౌంట్‌తోపాటు రూ.30 వేల వరకు ఇతర ఆర్థిక ప్రయోజనాలు కల్పిస్తున్నది. దీంట్లో ఫైనాన్స్ ఆఫర్లు, సాఫ్ట్‌వేర్ అప్‌గ్రేడ్, చార్జింగ్ క్రెడిట్స్‌తో పాటు ఇంకా ఇతరవి ఉన్నాయి. 72 గంటల పాటు అక్టోబర్ 31 వరకు మాత్రమే ఈ ఆఫర్ అందుబాటులో ఉండనున్నది. బాస్ ప్రచారంలో భాగంగా ఓలా ఎస్1 స్కూటర్ రూ.74,999 ప్రారంభ ధరకే అందిస్తున్నది. దీంతోపాటు రూ.25 వేల వరకు డిస్కౌంట్ కల్పిస్తున్న సంస్థ మరో రూ.30 వేల ప్రయోజనాలు అందిస్తున్నది. అలాగే రూ.7 వేల విలువైన ఎనిమిదేండ్లు లేదా 80 వేల కిలోమీటర్లు వ్యారెంటీ, ఎంపిక చేసిన క్రెడిట్ కార్డు ఈఎంఐలపై రూ.5 వేల వరకు ఫైనాన్స్ ఆఫర్లు, రూ.6 వేల విలువైన ఉచితంగా మూవీఓఎస్ం, రూ.7 వేల విలువైన చార్జింగ్ క్రెడిట్, ఎక్స్చేంజ్ ఆఫర్ కింద మరో రూ.5 వేలు ఇస్తున్నది. ప్రీమియం ఆఫర్లలో భాగంగా రూ.1,14,999కే ఎస్1 ప్రొ, రూ.1,07,499కే ఎస్1 ఎయిర్‌లను విక్రయిస్తున్నది.


# వాంఖడేలో మొదటి రోజు ఎవరికి అనుకూలం

భారత్-న్యూజిలాండ్ మధ్య మూడు టెస్టు మ్యాచ్‌ల సిరీస్‌లో భాగంగా.. చివరి మ్యాచ్ నవంబర్ 1 నుంచి ముంబైలోని వాంఖడే స్టేడియంలో జరగనుంది. ఇప్పటికే.. ఈ సిరీస్‌ని కైవసం చేసుకున్న న్యూజిలాండ్.. క్లీన్ స్వీప్ పై కన్నేసింది. మరోవైపు.. చివరి మ్యాచ్‌లోనైనా గెలిచి పరువు కాపాడుకోవాలని టీమిండియా చూస్తోంది. కాగా.. సిరీస్ స్కోర్‌లైన్ ఎలా ఉంటుందనేది సిరీస్ చివరి మ్యాచ్ నిర్ణయిస్తుంది. ఇదిలా ఉంటే పిచ్ ఎలా ఉంటుందో మూడో టెస్టుకు సంబంధించిన రిపోర్ట్ బయటకు వచ్చింది. ఇక్కడ ర్యాంక్ టర్నర్ పిచ్ ఉండదని, దానిపై స్పిన్నర్లకు టర్న్ వస్తుందని.. అయితే మొదటి రోజు పిచ్ బ్యాటింగ్‌కు అనుకూలంగా ఉంటుందని నివేదికలలో పేర్కొన్నారు. బెంగళూరులో ఫాస్ట్ బౌలర్లకు అనుకూలిస్తే.. పూణెలో స్పిన్నర్లకు అనుకూలించింది. అయితే ముంబైలో వాతావరణం కాస్త భిన్నంగా ఉండవచ్చు. సోమవారం బీసీసీఐ చీఫ్, పిచ్ క్యూరేటర్ ఆశిష్ భౌమిక్.. ఎలైట్ ప్యానెల్ క్యూరేటర్ తపోష్ ఛటర్జీతో పాటు ముంబై వాంఖడే స్టేడియం క్యూరేటర్ రమేష్ మముంకర్ కలిసి



పిచ్‌ను సమీక్షించారు. "ఇది స్పోర్టింగ్ ట్రాక్ అవుతుంది. ప్రస్తుతం పిచ్‌పై కొంత పచ్చిక ఉంది. ఈ వికెట్ మొదటి రోజు బ్యాటింగ్‌కు అనుకూలంగా ఉంటుందని భావిస్తున్నారు. అయితే రెండవ రోజు నుండి స్పిన్నర్లు టర్న్ పొందడం ప్రారంభిస్తుంది" అని తెలిపారు. చివరిసారిగా 2021 డిసెంబర్‌లో ఇరు జట్ల మధ్య ఇక్కడ టెస్టు మ్యాచ్ జరిగింది. ఆ మ్యాచ్‌లో భారత్ 372 పరుగుల తేడాతో గెలుపొందింది. అయితే ఆ మ్యాచ్‌లో మొదటి రోజు నుండి స్పిన్నర్లకు సహకరించింది. భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 325 పరుగులు చేయగా.. న్యూజిలాండ్ తొలి ఇన్నింగ్స్‌లో 62 పరుగులు మాత్రమే చేసింది. రెండో ఇన్నింగ్స్‌లో భారత్ 276/7 వద్ద ఇన్నింగ్స్ డిక్లేర్ చేసింది. దీనికి సమాధానంగా న్యూజిలాండ్ జట్టు 167 పరుగులకు ఆలౌటైంది. ఈ మ్యాచ్‌లో అజాజ్ పటేల్ ఒక ఇన్నింగ్స్‌లో 10 వికెట్లు తీసి చరిత్ర సృష్టించాడు. మరోవైపు.. టీమిండియా బౌలర్ అశ్విన్ 42 పరుగులిచ్చి 8 వికెట్లు పడగొట్టాడు.

# దీపావళి రోజే రిటెన్షన్ జాబితా..




ఐపీఎల్ 2025కు ముందు మెగా వేలం జరగనుంది. వేలంకు సంబంధించిన రిటెన్షన్ పాలసీని ఐపీఎల్ పాలక మండలి ఇప్పటికే ప్రకటించింది. ఆర్‌టీఎంతో కలిసి మొత్తంగా ఆరుగురు ఆటగాళ్లను రిటైన్ చేసుకోవడానికి అనుమతి ఇచ్చింది. ఇందులో గరిష్టంగా ఐదుగురు క్యాప్‌డ్ ప్లేయర్లు, ఇద్దరు అన్‌క్యాప్‌డ్ ప్లేయర్లను తీసుకోవాలి. విదేశీ ఆటగాళ్ల విషయంలో ఎలాంటి పరిమితులు లేవు. రిటైన్ చేసుకునే ఆటగాళ్ల జాబితాను ఫ్రాంఛైజీలు అక్టోబరు 31లోపు సమర్పించాలి. తుది గడువుకు ఇంకా రెండు రోజులు మాత్రమే ఉండడంతో ఇప్పటికే ఫ్రాంఛైజీలు రిటెన్షన్ జాబితాలను సిద్ధం చేసుకున్నాయి. 10 ఫ్రాంఛైజీల రిటెన్షన్ జాబితాలను ఐపీఎల్ అధికారిక బ్రాడ్‌కాస్టర్ స్టార్‌స్పోర్ట్స్ ఛానెల్ ప్రత్యక్ష ప్రసారం చేయనుంది. అలానే ప్రముఖ ఓటీటీ ఫ్లాట్‌ఫామ్ జియో సినిమాలో కూడా లైవ్ చూడొచ్చు. రిటెన్షన్ జాబితాలకు సంబంధించి తాజాగా స్టార్‌స్పోర్ట్స్, జియో సినిమాలు ఓ ప్రోమోను రిలీజ్ చేశాయి. అక్టోబర్ 31 సాయంత్రం 4.30 గంటల నుంచి రిటెన్షన్ జాబితాలను ప్రకటిస్తామని పేర్కొన్నాయి. జియో సినిమాలో ఈ లైవ్‌ను ఫ్రీగా వీక్షించవచ్చు. స్టార్‌స్పోర్ట్స్ ఛానెల్స్‌లో చూడాలంటే మాత్రం సబ్‌స్క్రిప్షన్ తీసుకోవాల్సిందే. నవంబర్ 30న మెగా వేలం నిర్వహించాలని బీసీసీఐ భావిస్తోంది. రిటైన్ చేసుకునే ముగ్గురు ఆటగాళ్లకు వరుసగా రూ.18 కోట్లు, రూ.14 కోట్లు, రూ.11 కోట్లు చెల్లించాల్సి ఉంటుంది. మరో ఇద్దరిని రిటైన్ చేసుకోవాలంటే రూ.18 కోట్లు, రూ.14 కోట్లు ఖర్చు చేయాలి. అన్‌క్యాప్‌డ్ ఆటగాళ్లకు రూ.4 కోట్లు చెల్లించాలి. ఈసారి టీమ్ పర్స్ వాల్యూను రూ.120 కోట్లకు పెరిగింది. రిటెన్షన్ జాబితాల కోసం ఫాన్స్ అందరూ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

స్పోర్ట్స్

## గుజరాత్ టైటాన్స్ కెప్టెన్‌గా శుభ్‌మన్ గిల్!




ఫ్రాంఛైజీల విజ్ఞప్తి మేరకు ఈసారి ఆర్‌టీఎంతో కలిసి మొత్తంగా ఆరుగురు ఆటగాళ్లను రిటైన్ చేసుకోవడానికి ఐపీఎల్ పాలక మండలి అనుమతిని ఇచ్చింది. రిటైన్ చేసుకునే ఆటగాళ్ల జాబితాను అక్టోబరు 31లోపు సమర్పించాలి. గడువుకు మరో రెండు రోజులు మాత్రమే ఉండడంతో కొన్ని జట్ల రిటైన్ లిస్ట్ బయటికి వస్తోంది. ఈ క్రమంలో గుజరాత్ టైటాన్స్ నుంచి ఓ బిగ్ అప్‌డేట్ వచ్చింది. స్టార్ బ్యాటర్ శుభ్‌మన్ గిల్‌ను గుజరాత్ ఫ్రాంఛైజీ రిటైన్ చేసుకుందట. గిల్‌తో పాటు మిస్టరీ స్పిన్నర్ రషీద్ ఖాన్‌ను కూడా రిటైన్ చేసుకుందని ఫ్రాంఛైజీ వర్గాలు తెలిపాయి. 'ఐపీఎల్ 2025లో గుజరాత్ టైటాన్స్ కెప్టెన్‌గా శుభ్‌మన్ గిల్ ఉంటాడు. రషీద్ ఖాన్ అతని కెప్టెన్సీలో ఆడతాడు. పెద్ద జట్లు గిల్ వేలంలోకి రావాలని కోరుకుంటున్నాయి. గిల్ మాత్రం గుజరాత్ జట్టులోనే ఉండాలనుకుంటున్నాడు. మేం బలమైన జట్టును నిర్మిస్తాం. జట్టులో మంచి ఆటగాళ్లు ఉంటారు' అని గుజరాత్ టైటాన్స్ ఫ్రాంఛైజీ వర్గాలు ఓ జాతీయ మీడియాకు తెలిపాయి. సాయి సుదర్శన్, రవి బిష్ణోయ్, మయాంక్ యాదవ్, మార్కస్ స్టోయినిస్, మహ్మద్ షమీలను కూడా రిటైన్ చేసుకునేందుకు సిద్ధంగా ఉందని తెలుస్తోంది. షమీ కోసం ఆర్‌టీఎంను ఉపయోగించుకోనుందట.ఐపీఎల్ 2024కు ముందు హార్దిక్ పాండ్యా గుజరాత్ టైటాన్స్‌ను వీడి.. తిరిగి ముంబై ఇండియన్స్‌కు వెళ్లిన సంగతి తెలిసిందే. దీంతో గుజరాత్ మేనేజ్మెంట్ గిల్‌ను కెప్టెన్‌గా నియమించింది. కీలక ఆటగాళ్లు దూరమవడంతో 2024 సీజన్‌లో గుజరాత్ పాయింట్ల పట్టిక లో ఎనిమిదో స్థానంలో నిలిచింది. 14 మ్యాచ్‌లలో ఐదు విజయాలను సాధించి.. ఏడు ఓటములను చవిచూసింది. గిల్ సారథ్యంలో గుజరాత్ ఫ్రాంఛైజీ ప్లేఆఫ్‌లకు అర్హత సాధించడంలో విఫలమైంది. అయితే గిల్ 426 పరుగులు సాధించాడు.



# దీపావళి కానుకగా 'జై హనుమాన్' ఫస్ట్ లుక్

ఈ ఏడాది హనుమాన్ సినిమాతో బ్లాక్ బస్టర్ అందుకున్నాడు టాలీవుడ్ లేటెస్ట్ సెన్సేషన్ ప్రశాంత్‌వర్మ . తేజ సజ్జా కథానాయకుడిగా నటించిన ఈ చిత్రం సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు వచ్చి బాక్సాఫీస్ దగ్గర సంచలనాలు సృష్టించడమే కాకుండా వరల్డ్‌వైడ్‌గా రూ. 250 కోట్లకు పైగా వసూళ్లు రాబట్టింది. ఇదిలావుంటే ఈ సినిమాకు సీక్వెల్ వస్తున్న విషయం తెలిసిందే. 'జై హనుమాన్' అంటూ ఈ సినిమా రానుండగా.. ఇప్పటికే ప్రీ ప్రొడక్షన్ పనులు జరుపుకుంటుంది ఈ చిత్రం. అయితే ఈ మూవీకి సంబంధించి క్రేజీ అప్‌డేట్‌ను పంచుకున్నాడు దర్శకుడు ప్రశాంత్ వర్మ. దీపావళి కానుకగా 'జై హనుమాన్' ఫస్ట్ లుక్ విడుదల చేయనున్నట్లు ప్రకటించాడు. అయితే ఈ సినిమాలో హనుమంతుడిగా ఎవరు నటించబోతున్నారు అనేది ప్రస్తుతం సస్పెన్స్‌గా మారింది. మరోవైపు ఈ సినిమా గురించి ప్రశాంత్ వర్మ మాట్లాడుతూ.. హనుమాన్ సినిమా క్లైమాక్స్‌లో చివరి ఐదు నిమిషాలలో వచ్చే హై ఏదైతే ఉందో అదే ఊపు జై హనుమాన్ సినిమాలో రెండు గంటలు ఉంటుందని వెల్లడించాడు. ఇక ఈ సినిమాను మైత్రి మూవీ మేకర్స్ బ్యానర్‌పై నవీన్, రవిశంకర్ నిర్మిస్తున్నారు.

# హీరోయిన్స్ కూడా కుళ్ళుకునేలా మెరిసిన శ్రీముఖి..



బుల్లితెరపై స్టార్ యాంకర్లలో శ్రీముఖి ఒకరు. ఈ అమ్మడి గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఓవైపు టీవీల్లో వరుసగా రియాల్టీ షోస్ చేస్తూనే.. మరోవైపు సినిమాల్లో కీలకపాత్రలు పోషిస్తుంది. స్టార్ యాంకర్ గా రాణిస్తున్న ఈ చిన్నదానికి మంచి ఫ్యాన్ ఫాలోయింగ్ ఉంది. స్టేజ్ అల్లరి.. చలాకీ తనంతో యాంకర్?గా తనకంటూ ప్రత్యేక ఇమేజ్ క్రియేట్ చేసుకుంది ఈ ముద్దుగుమ్మ. ఇక ఈ బ్యూటీకి సోషల్ మీడియాలో భారీగా ఫాలోయింగ్ ఉంటుంది. టీవీ షోలతో ఫుల్ బిజీగా ఉంటున్న ఈ బ్యూటీ.. సినిమాల్లోనూ నటిస్తూ ఆకట్టుకుంటుంది. మొన్నామధ్య మెగాస్టార్ చిరంజీవి హీరోగా నటించిన భోళాశంకర్ సినిమాలో హీరోయిన్ ఫ్రెండ్ గా నటించి మెప్పించింది ఈ వయ్యారి భామ. రోజూ నెట్టింట సందడి చేస్తూ అభిమానులను ఆకట్టుకుంటుంది. రీల్స్.. ఫన్నీ వీడియోస్ చేస్తూ ఫ్యాన్స్ కు టచ్ లో ఉంటుంది. ఈ అమ్మడు ఇన్ స్టాలో షేర్ చేసే ఫోటోలకు మంది క్రేజ్ ఉంటుంది. ఈ ఫోటోలకు వేలల్లో లైక్స్ , షేర్స్ ఉంటాయి. ఇక ఎప్పటికప్పుడు లేటేస్ట్ ఫోటోషూట్స్ చేస్తూ హీరోయిన్స్ సైతం దిగదుడుపే అనేలా కనువిందు చేస్తుంది శ్రీముఖి. తాజాగా ఈ అమ్మడు కొన్ని ఫోటోలు షేర్ చేసింది. ఈ ఫోటోలు ఇప్పుడు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి.

# ఈ బ్యూటీ లవ్ స్టోరీలో ట్విస్ట్‌లు మామూలుగా లేవుగా..



కుంకుమ భాగ్య సీరియల్ ద్వారా బుల్లితెర ప్రేక్షకులకు దగ్గరయ్యింది మృణాల్ ఠాకూర్. ఆ తర్వాత సూపర్ 30 అనే సినిమాతో బాలీవుడ్ ఇండస్ట్రీలోకి హీరోయిన్?గా అడుగుపెట్టి మొదటి సినిమాతోనే సూపర్ హిట్ అందుకుంది. తొలి చిత్రంలోనే బీటౌన్ స్టార్ హీరో హృతిక్ సరసన నటించింది. ఈ సినిమా తర్వాత హిందీలో వరుస ఆఫర్స్ అందుకుంటూ ప్రేక్షకులను అలరించింది. కానీ అమ్మడుకు సరైన బ్రేక్ మాత్రం రాలేదు. హిందీలో షాహిద్ కపూర్ నటించిచన జెర్సీ సినిమాతోనూ నటిగా ప్రశంసలు అందుకుంది ఈ వయ్యారి. ఆ తర్వాత కొన్ని హిందీ చిత్రాల్లో అలరించిన మృణాల్.. తెలుగులో డైరెక్టర్ హను రాఘవపూడి దర్శకత్వం వహించిన సీతారామం సినిమాతో బ్లాక్ బస్టర్ హిట్ అందుకుంది. ఈ సినిమా తర్వాత సౌత్ ఇండస్ట్రీలో ఈ బ్యూటీ క్రేజ్ మారిపోయింది. ఆ తర్వాత టాలీవుడ్ ఇండస్ట్రీలో వరుస ఆఫర్స్ అందుకుంటూ తక్కువ సమయంలోనే స్టార్ డమ్ అందుకుంది. అయితే మృణాల్ హీరోయిన్ అని తెలిసి ఆమె బాయ్ ఫ్రెండ్ బ్రేకప్ చెప్పాడట. ఈ విషయాన్ని గతంలోనే ఓ ఇంటర్వ్యూలో బయటపెట్టిందితాను ప్రేమించిన వ్యక్తి సంప్రదాయ కుటుంబానికి చెందిన వాడని తెలిపింది. పద్దతులు.. కట్టుబాట్లను ఎక్కువగా ఫాలో అవుతాడని.. తామిద్దరం ఒకరినొకరు ఇష్టపడ్డామని.. కానీ సినిమాల్లో నటిస్తానని తెలిసి తనను విడిచిపెట్టి పారిపోయాడని గుర్తుచేసుకుంది. కానీ అతడిపై తనకు ఎలాంటి కోపం లేదని.. సర్దిచెప్పుకుని పెళ్లి చేసుకున్న తర్వాత ఇద్దరి మధ్య మనస్పర్థలు రావడం తప్పవని.. పెళ్లి తర్వాత గొడవలు రావచ్చని.. అందుకే బ్రేకప్ గురించి ఎక్కువగా ఆలోచించనని తెలిపింది.





## లారెన్స్ బర్త్‌డే స్పెషల్..

# 'కాలా భైరవ' ఫస్ట్ లుక్ రిలీజ్

ప్రముఖ కోలీవుడ్ కొరియోగ్రాఫర్, దర్శకుడు, నటుడు రాఘవ లారెన్స్ ప్రస్తుతం కాంచన 4 సినిమాలో బిజీగా ఉన్న విషయం తెలిసిందే. ఈ సినిమా షూటింగ్ ఒకవైపు జరుగుతుండగా.. మరోవైపు క్రేజీ ప్రాజెక్ట్‌ను పట్టాలెక్కించాడు. ఆయన ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం కాలా భైరవ . నేడు ఆయన బర్త్‌డే సందర్భంగా టైటిల్‌తో పాటు ఫస్ట్ లుక్ పోస్టర్‌ను మేకర్స్ విడుదల చేశారు. ఈ సినిమాలో లారెన్స్ సూపర్ హీరోగా కనిపించబోతున్నట్లు తెలుస్తుంది. రాఘవా లారెన్స్ కెరీర్‌లో 25వ సినిమాగా రాబోతున్న ఈ సినిమాను రమేష్ వర్మ పెన్‌మెట్సా దర్శకత్వం వహిస్తున్నాడు. ఏ స్టూడియోస్ లిమిటెడ్, హవిష్ ప్రొడక్షన్ బ్యానర్‌లపై మనీష్ షా, కోనేరు సత్యనారాయణ ఈ సినిమాను నిర్మిస్తున్నారు. కాగా ఈ ప్రాజెక్ట్‌పై మరింత సమాచారం త్వరలో వెల్లడించనున్నట్లు చిత్రబృందం ప్రకటించింది.

# పవన్ కల్యాణ్ కొత్త పోస్టర్‌తో ఫస్ట్ సింగిల్ అనౌన్స్‌మెంట్

మార్చి 28న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేస్తున్నట్టు ఇప్పటికే ప్రకటించారు మేకర్స్. తాజాగా 150 రోజుల్లో అంటూ హరిహరవీరమల్లు కౌంట్ డౌన్ పోస్టర్‌ను విడుదల చేశారు. రెండు డిఫరెంట్ షేడ్స్‌లో ఉన్న లుక్ సినిమాపై క్యూరియాసిటీ పెంచేస్తుంది. అన్‌స్టాపబుల్ ఫోర్స్.. బద్దలు కొట్టలేని స్పిరిట్.. నేడు సాయంత్రం ఫస్ట్ సింగిల్ అనౌన్స్‌మెంట్ పోస్టర్ కోసం వేచి ఉండండి.. అంటూ విడుదల చేసిన ఈ స్టిల్ నెట్టింట వైరల్ అవుతోంది హరిహర వీరమల్లులో ఇస్మార్ట్ భామ నిధి అగర్వాల్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుండగా.. బాలీవుడ్ నటుడు, దర్శక నిర్మాత అనుపమ్ ఖేర్, అర్జున్ రాంపాల్, నర్గీస్ ఫక్రీ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ మూవీకి లెజెండరీ మ్యూజిక్ డైరెక్టర్ ఎంఎం కీరవాణి మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. టాలీవుడ్ యాక్టర్ పవన్ కల్యాణ్ బ్యాక్ టు బ్యాక్ సినిమాల్లో నటిస్తున్నాడని తెలిసిందే. వీటిలో ఒకటి జ్యోతి కృష్ణ డైరెక్ట్ చేస్తున్న పీరియాడిక్ డ్రామా హరి హర వీరమల్లు . హాలీవుడ్ లెజెండరీ స్టంట్ డైరెక్టర్ నిక్ పవెల్ పర్యవేక్షణలో యుద్ధ వీరుడు హరిహరవీరమల్లు ఎపిక్ యాక్షన్ సీక్వెన్స్‌ను షూట్ చేశారని వార్తలు వచ్చిన విషయం తెలిసిందే.



Printed published and woned by Tarigolpula Lakshmi, mahender ,printers karshak Art Printers, Hyderabad and published by office 2-6-376, Jaipuri colony,Nogole village,Uppal mandal, district Ranga Reddy,Post GSI,500068-Telangana RNI NO.APTEL/2012/46853 . Email ID : Prajaswecha@gmail.com, website, www.Prajaswecha.com cell 9381910611, 79892 89492